RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:17 ISSUE:361 TUESDAY ,APRIL ,28,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ :బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :17 సంచిక :361 మంగళవారం , ఏప్రిల్ 28, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బెంగాల్ ప్రచారం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారానికి సోమవారం సాయంత్రం తెరపడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో తాను జరిపిన విస్తృత పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మిక ఎదుగుదల పరంగా తనకెంతో ఉపకరించిందని ఆ లేఖలో పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్రాభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను రాష్ట్ర ప్రజల ముందు ఉంచానని, అయినప్పటికీ ఈ లేఖ ద్వారా తన మనోభావాలని రాష్ట్ర ప్రజలందరితోనూ - మిగతా2లో



## ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అజారుద్దీన్ ప్రమాణం

## హాజరైన సిఎం రేవంత్ తదిరులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి


ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని - మిగతా2లో



## అమెరికా అధ్యక్షుడి పై కాల్పుల ఘటన

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న శ్వేతసౌధం కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల ఘటన నిందితుడు కోల్ టొమాస్ అలెన్ గురించి కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. అతడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా దాడికి ముందే ఓ నోట్‌ను తయారుచేసి, దానిని కుటుంబసభ్యులకు పంపాడు. ట్రంప్ గురించి - మిగతా2లో



## కోర్టుపై తనకు నమ్మకం పోయింది



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట హాజరు - మిగతా2లో

## ఇరాన్ దాడుల నుంచి రక్షణకు అమెరికా పత్రిక సంచలన కథనం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు రగులుతున్న వేళ యూఏఈని ఇజ్రాయిల్ అనూహ్యంగా ఆదుకొంది. యుద్ధం ప్రారంభమైన తొలినాళ్లలో ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను యూఏఈ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అడ్డుకొంది. కానీ, కొన్ని ఇరాన్ ఆయుధాలు కీలక మౌలిక వసతులపై దాడులు చేయడంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మిత్రదేశాల - మిగతా2లో.



## త్యాగాల పునాదుల పై ఏర్పడ్డదే బిఆర్ఎస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

దశాబ్దాలుగా అన్యాయనికి గుర్రై నెత్తురు మండిన జాతి ఎత్తిన జెండానే గులాబీ జెండా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జై కేసీఆర్, జైతెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..స్వీయ రాజకీయ శక్తిగా ఎదిగనప్పుడే సమస్యలకు - మిగతా2లో



## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యల పై - మిగతా2లో



## మహిళా న్యాయవాది పై భర్త కత్తితో దాడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహిళా న్యాయవాది పై భర్త కత్తితో దాడి చేసిన ఘటనపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ ఘటన - మిగతా2లో



## అలుపెరగని పోరాటంతో లక్ష్యసాధన

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాజకీయ యవనికపై అలుపెరుగని పోరాట పటిమతో, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి నేటితో 25 వసంతాలను పూర్తి చేసుకుని, 26వ ఏట అడుగు పెట్టింది. ఈ మైలు రాయిని పురస్కరించుకుని ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ - మిగతా2లో



## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ప్రతి కార్యకర్త ధ్యేయం కావాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీజేపీ తన కుటిల యత్నాల్లో భాగంగా తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతోందని - మిగతా2లో



## కోర్టు పై తనకు నమ్మకం పోయింది

-మొదటిపేజీ తరువాయి

తన అంతరాత్మ ప్రభోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'న్యాయం జరుగుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. అందుకే మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నాను. వ్యక్తిగతంగా గానీ, కనీసం నా తరఫు న్యాయవాది ద్వారా గానీ విచారణకు హాజరుకాను' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా తనకు ఉన్న హక్కుల ప్రకారం ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే, సోమవారం విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు కావడంతో హైకోర్టు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు బెంగాల్ ఎన్నికల వేడి, మరోవైపు కేజ్రీవాల్ చుట్టూ తిరుగుతున్న ఈ న్యాయ వివాదాలు దేశ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి.మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌తో పాటు ఇతర నిందితులను ట్రయల్ కోర్టు గతంలో విడుదల చేసింది. దీనిని సవాలు చేస్తూ సీబీఐ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్నారు.

## ఇరాన్ దాడుల నుంచి రక్షణకు

-మొదటిపేజీ తరువాయి

దీంతో ఇజ్రాయెల్ ముందుకొచ్చి దానికి సాయం చేసినట్లు అమెరికా పత్రిక సంచలన కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్ తన ఐరన్‌డోమ్ వ్యవస్థను యూఏఈకి పంపించడంతోపాటు.. దానిని ఆపరేట్ చేసి రాకెట్లు, డ్రోన్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు తమ దళాలను కూడా అక్కడికి తరలించింది. ఇరాన్ దాడుల తీవ్రత పెరగడంతో యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్ నుంచి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్‌కాల్ వెళ్లింది. ఆ తర్వాతే ఐరన్ డోమ్ వ్యవస్థను యూఏఈకి తరలించాలని ఇజ్రాయెల్ ప్రధాని నుంచి ఐడీఎఫ్ దళాలకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో ఇరాన్ దాడులకు ప్రధాన మారిన అబుదాబికి ఊరట లభించింది. దీంతో డజన్లకొద్దీ ఇరాన్ క్షిపణులను యూఏఈ ఈ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో అడ్డుకొంది. ఇరాన్ ఈ యుద్ధ సమయంలో మొత్తం ఆ దేశం పై 550 బాలిస్టిక్ క్షిపణులు, 2,200 డ్రోన్లు ప్రయోగించినట్లు అబుదాబి రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## మహిళా న్యాయవాది పై భర్త కత్తితో దాడి

-మొదటిపేజీ తరువాయి

కేసు రిజిస్టర్ చేసి సీనియర్ అధికారిణులతో దర్యాప్తు చేయించాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది. ఎస్పీ లేదా డీఎస్పీ ర్యాంకు అధికారిణులతో మాత్రమే దర్యాప్తు చేయించాలని స్పష్టం చేసింది. బాధితురాలి తరఫున అడ్వకేట్ స్నేహ కలిత బెంచ్ ముందు మాట్లాడుతూ.. 'ఓ మహిళా న్యాయవాది అతి దారుణంగా కత్తి దాడికి గురయ్యారు. అది కూడా భర్త ఆఫీస్‌లో ఆమె కత్తి దాడికి గురయ్యారు. ఆమె చికిత్స కోసం మూడు ఆస్పత్రుల దగ్గరకు వెళితే.. చికిత్స చేయడానికి ఆస్పత్రులు ఒప్పుకోలేదు' అని అన్నారు. దీని పై ధర్మాసనం స్పందిస్తూ.. గాయపడిన బాధితురాలిని చేర్చుకునేందుకు నిరాకరించిన మూడు ఆస్పత్రుల విషయంపై కూడా దర్యాప్తునకు ఆదేశించింది. గాయపడ్డ లాయర్‌కు ఆర్థిక సాయం అందేలా చూడాలని అధికారులకు సూచించింది. తదుపరి విచారణ సమయంలో కేసు దర్యాప్తునకు సంబంధించిన వివరాలను వెల్లడించాలని తెలిపింది. కాగా, ఢిల్లీ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ మధు రాజ్‌పుత్ ఆదివారం భర్త చేతిలో కత్తి దాడికి గురయ్యారు. ఈ విషయం పై నిన్ననే చీఫ్ జస్టిస్ సూర్య కాంత్‌కు ఓ లేఖ అందింది.

## అలుపెరగని పోరాటంతో లక్ష్య సాధన

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదని.. ఓ విప్లవమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన సందేశంలో బీఆర్ఎస్ ప్రస్థానాన్ని ఒక మహోజ్వల విప్లవంగా అభివర్ణించారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండాగా, స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం నేటికి 25 వసంతాల మైలురాయిని అధిగమించిందని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకల సందర్భంగా కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ఓ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక విప్లవమని, తెలంగాణ అస్తిత్వం కోసం మళ్లీ పునరంకితం కావాల్సిన సమయం వచ్చిందని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను విమర్శిస్తూ, కేసీఆర్ నాయకత్వ ప్రాముఖ్యాన్ని హరీశ్‌రావు వివరించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం అడుగంటిందని, అరాచకం తాండవిస్తోందని ఆరోపించారు. ప్రజల గుండెల్లో ఇప్పుడు 'రేవంత్ పోవాలి. కేసీఆర్ రావాలి' అనే నినాదం మార్మోగుతోందని తెలిపారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

-మొదటిపేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం బూత్ లెవల్ ఏజెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలు మన వద్ద అమలవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఇది సాధారణ విషయం కాదని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు మళ్లీ రిపీట్ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు గెలవడమే తమ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. త్వరలో కార్పొరేషన్ పదవుల భర్తీ ఉంటుందని హామీ ఇచ్చారు. నాయకులు తమ సమయంలో 80 శాతాన్ని పార్టీ కోసం కేటాయించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉంటేనే భవిష్యత్తు విజయాలు సాధ్యమవుతాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్,అజారుద్దీన్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయి. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలి. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదు.సీఎం రేవంత్‌రెడ్డి మొదట్నుంచీ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

# బెంగాల్ ప్రచారం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారానికి సోమవారం సాయంత్రం తెరపడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో తాను జరిపిన విస్తృత పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మిక ఎదుగుదల పరంగా తనకెంతో ఉపకరించిందని ఆ లేఖలో పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్రాభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను రాష్ట్ర ప్రజల ముందు ఉంచానని, అయినప్ప టికీ ఈ లేఖ ద్వారా తన మనోభావాలని రాష్ట్ర ప్రజలందరితోనూ పంచుకోవాలని అనుకుంటున్నానని చెప్పారు. బెంగాల్ సోదర, సోదరీమణుల్లారా అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో అసాధారణ శక్తిని తాను అనుభూతి పొందానని, తీవ్రమైన వేడి, వరుస ర్యాలీల్లో పాల్గొన్నప్పటికీ తనకెలాంటి అలసట రాలేదని చెప్పారు. 'ఈ ర్యాలీలు, రోడ్‌షోలు నాకొక యాత్రలాంటి అనుభూతినిచ్చింది. మా కాళీ భక్తులతో కలిసి నేను ఎప్పుడు వెళ్లినా ఆ తల్లి నాలో రెట్టించిన శక్తిని నింపుతున్నట్టు అనిపిస్తుంది. 2024 జనవరిలో అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన జరిగిన 11 రోజులు ఉపవాసం చేశాను. అప్పటిలాగా బెంగాల్ ప్రచారంలో కూడా అలాంటి ఆధ్యాత్మిక అనుభూతే నాకు కలిగింది' అని మోదీ వెల్లడించారు. బెంగాల్‌లో పాల్గొన్న ర్యాలీలు, రోడ్‌షోలలో ప్రజల నుంచి హృదయాన్ని కదలించే ఎన్నో మెసేజ్‌లు, ఫోటోలు తనకు అందాయని, వాటిని ఎప్పటికీ మరచిపోలేనని మోదీ తెలిపారు. ఎంత అర్ధరాత్రయిన వీలు చూసుకుని వాటిని చదవడంతో పాటు స్పందిస్తుంటానని చెప్పారు. యువకులు, మహిళలు, ఆడకూతుళ్లు, పెద్దలు సహా అన్ని వయస్సుల వారు చూపిస్తున్న ఆదరణ మరువలేనని, వారే తనకు అత్యంత విలువైన సంపద అని అభివర్ణించారు. బెంగాల్ సత్వర అభివృద్ధిని ప్రజలు కోరుకుంటున్న విషయం తాను గ్రహించానని, యువత ప్రగతిపథం వైపు దూసుకువెళ్లే అవకాశాల కోసం, ఆడకూతుళ్ల ఆకాశమే హద్దుగా అవకాశాలు అందిపుచ్చుకోవడం, భద్రత కోసం ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర ప్రజలంతా మార్పు కావాలనే ఏకైక సంకల్పంతో ఉన్నారని చెప్పారు. ప్రజలు బీజేపీని విశ్వసిస్తున్నారని తెలిపారు. సురక్షిత బెంగాల్‌కు తాను బాధ్యత తీసుకుంటానని, సవాళ్లను అవకాశాలుగా మార్చేందుకు తాను కృతనిశ్చయంతో ఉన్నానని చెప్పారు. 'రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ప్రజలంతా కలిసివస్తారనే నమ్మకం నాకుంది. మనమంతా కలిసి అభివృద్ధి చెందిన బెంగాల్‌ను నిర్మించుకుందాం' అంటూ ప్రధాని ఆ లేఖను ముగించారు.

# అమెరికా అధ్యక్షుడి పై కాల్పుల ఘటన

-మొదటిపేజీ తరువాయి

అలాంటి లక్షణాలున్న వ్యక్తిని ఏమాత్రం అంగీకరించను అని ఆ నోట్‌లో నిందితుడు రాసుకున్నాడు. అలాగే తాను ఎవరిని టార్గెట్ చేయాలను కున్నాడో ఒక జాబితాను సిద్ధం చేసుకున్నాడు. తన జోలికి రానంతవరకు అతిథులు, ఇతర సిబ్బందిని, సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లపైనా కాల్పులు జరపనని పేర్కొన్నాడు. అలాగే హోటల్ భద్రత ఘోరంగా ఉందని, తాను భారీ రైఫిల్‌ను తెచ్చినా ఎవరూ గుర్తించేవారు కాదంటూ నిందితుడు వ్యాఖ్యా నించాడు. ఇక కాల్పుల ఘటన అనంతరం అధ్యక్షుడు మీడియాతో మాట్లాడుతూ.. నోట్‌లో ఉన్న ఆరోపణలను తోసిపుచ్చారు. నిందితుడు రాసుకున్నది మీ గురించే అని భావిస్తున్నారా..? అని మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. అతడే దానిని రాసుకున్నాడు. కానీ నేను రేపిస్ట్‌ని కాను. ఏమాత్రం సంబంధం లేనివాటిని నాకు ముడిపెట్టారు. నేను నిర్దోషిని అంటూ తనను ప్రశ్నించిన రిపోర్టర్‌పై అసహనం వ్యక్తంచేశారు. ప్రస్తుతం నిందితుడు రాసుకున్న అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ట్రంప్ యంత్రాంగంలోని అధికారులను లక్ష్యంగా చేసుకోవాలని అతడు ప్రయత్నించినట్లు వెల్లడవుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగింది. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో త్రుటిలో ఆయన, సతీమణి మెలనియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. తుపాకులు, కత్తులతో వచ్చిన ఆగంతుకుడు 'శ్వేతసౌధం విలేకరుల సంఘం' విందు జరుగుతున్న హోటల్‌లోని బాల్‌రూంవైపు వెళ్తూ కాల్పులకు దిగడంతో ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. ట్రంప్‌ను రక్షించడానికి సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఆగమేఘాలపై స్పందించగా.. కాల్పుల చప్పుళ్లు వినగానే ప్రాణభయంతో పలువురు అతిథులు టేబుళ్ల కింద దాక్కోవాల్సి వచ్చింది. నిందితుడు కోల్ టొమాస్ అలెన్‌ను (31) అక్కడికక్కడే నిర్బంధంలో తీసుకుని సంకెళ్లు వేశారు. అతడి వద్ద ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన ఉలిక్కి పడేలా చేసింది. ఘటన తర్వాత కూడా విందు కొనసాగించాలని ట్రంప్ గట్టిగా భావించినా.. భద్రతాధికారులు ఆ ప్రాంగణాన్ని తక్షణం ఖాళీ చేయడమే మేలని సూచించి ఆయనను శ్వేతసౌధానికి తరలించారు.

## త్యాగాల పునాదుల పై ఏర్పడ్డదే బిఆర్ఎస్

-మొదటిపేజీ తరువాయి

దశాబ్దాలుగా అన్యాయనికి గురై నెత్తురు మండిన జాతి ఎత్తిన జెండానే గులాబీ జెండా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జై కేసీఆర్, జైతెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..స్వీయ రాజకీయ శక్తిగా ఎదిగనప్పుడే సమస్యలకు చరమగీతం పాడవచ్చన్నారు. కేసీఆర్25 ఏండ్ల క్రితం జలదృశ్యంలో గులాబీ జెండా ఎత్తిపట్టారని గుర్తు చేశారు. 14 ఏండ్ల తన పోరాటంతో తెలంగాణ జాతిని ఐక్యం చేసి సబ్బండ వర్ణాలను ఏకతాటిపైకి తెచ్చి తెలంగాణ కలను సాకారం చేశారన్నాను. అడుగడుగునా పోరాటాలు చేస్తూ ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ అన్నారు. పదేళ్ల పాలనలో మాజీ సీఎం కేసీఆర్.. రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టారన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్, భాజపా పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి.. మళ్లీ బీఆర్ఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు పార్టీ పునరంకితం అవుతుందని అన్నారు. సాధించిన తెలంగాణ కోసం అధికారం అప్పగిస్తే పదేండ్ల కాలంలో బాధ్యతగా పని చేసి అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. కానీ, రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అరాచక పాలన మొదలైందన్నారు. కాంగ్రెస పాలనకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల తరఫున పోరాడుతున్నది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఏ బాధ్యత అప్పగించినా బీఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలకు స్వీయ రాజకీయ అస్తిత్వం ఉండాలని ప్రొ.జయశంకర్ అనేవారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్, బీజేపీ నుంచి రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడుదామన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చేసేదాకా దండుగా కదం తొక్కుదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వారియర్స్, పార్టీ కార్యకర్తలకు, జర్నలిస్టులకు,కవులు,కళాకారులు, ఉద్యోగులు సమస్త ప్రజానికానికి వినమ్ర ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్,పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు.

# ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గ్రామశాఖ అధ్యక్షుడు కునబోయిన రఘు గ్రామస్థాయి జెండాను, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి మండలస్థాయి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. కరువు, సాగునీటి , నిరుద్యోగ సమస్యలతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం 14 ఏళ్లు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. పార్లమెంటు సాక్షిగా, ఆమరణ నిరాహార దీక్షలతో అన్ని పార్టీల మద్దతు కూడగట్టి తెలంగాణ కలను సాకారం చేశారని తెలిపారు.పదేళ్ల పాలనలో



సాగునీరు, వ్యవసాయం, విద్య, ఉపాధి రంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు అంతగిరి భాస్కర్, మామిడి తిరుపతి, కునబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జై తెలంగాణ ,జై కేసీఆర్ అంటూ నేతల నినాదాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక

భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జై తెలంగాణ , జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. వాహనదారులకు స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసుకున్నామని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు



అరిగోసపడుతున్నారని , తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. ప్రజలంతా బాపు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో ,తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో ఉద్యమం కొనసాగించిది గుర్తు చేశారు.. 26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ



తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూనాకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే పదాలకే కొత్త భాష్యం చెబుతూ దేశానికే మార్గదర్శకంగా బీఆర్ఎస్ నిలిచిందని కొనియాడారు.

# సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక

తెలంగాణ ఆవిర్భావ 26వ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఘనంగా ఎగరవేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తోట ఆగన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో బిఆర్ఎస్ పార్టీ పాత్ర చారిత్రాత్మకమని అన్నారు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ స్థాపన నుంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంబాల మల్లారెడ్డి బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, కౌన్సిలర్లు వివిధ మండలాల సర్పంచులు సెస్ డైరెక్టర్, మాజీ ప్యాక్స్ చైర్మన్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వాల తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ ది

-పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ.......
-ప్రజల గుండెల్లో మార్మోగుతున్నది ఒకటే నినాదం......
-సంక్షేమం అడుగంటి..... అభివృద్ధి నిలిచిపోయి అరాచకం తాండవం చేస్తున్న కాలంలో........
-వినిపిస్తున్నది ఒక్కటే ఆవాజ్....
-రేవంత్ పోవాలి మళ్లీ కెసిఆర్ రావాలి.......
-పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి......
-నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్రావు.

నర్సంపేట ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు...బిఆర్ఎస్ అధినేత ఉ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఉపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణ అమరవీల స్తూపం వద్ద గులాబీ జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్



రెడ్డి ....ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపెల్లి రవీందర్ రావు మాట్లాడుతూ....నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక, సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక, పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక, తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక,ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజా ఉద్యమ పతాక.. భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ, ప్రజల గుండెల్లో మార్మోగుతున్నది ఒక్కటే నినాదం..సంక్షేమం అడుగంటి, అభివృద్ధి నిలిచిపోయి, అరాచకం తాండవం చేస్తున్న కాలంలో వినిపిస్తున్నది ఒక్కటే



ఆవాజ్..రేవంత్ పోవాలి... కేసీఆర్ రావాలి ,ఉద్యమంలోనైనా, అధికారంలోనైనా, ప్రతి పక్షంలోనైనా ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడి, తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్న పార్టీ మన బీఆర్ఎస్. పోరాటాల పునాది మీద పుట్టి, ప్రజల విశ్వాసంతో ఎదిగి, ప్రతి గుండెలో నాటుకుపోయిన గులాబీ శక్తి మన బీఆర్ఎస్. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు, మహిళ విభాగం అధ్యక్షురాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, యువజన విభాగం బాధ్యులు,పాల్గొన్నారు....

## మేడే, కార్యక్రమాన్ని విజయవంతం చేయండి సీఐటీయూ పిలుపు

-మేడే, కరపత్రం కోదురుపాక,గ్రామములో హమాలీల ఆధ్వర్యంలో విడుదల



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో జరిగే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం బోయిన్పల్లి మండలం, కొదురుపాక గ్రామంలోహమాలి కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు పక్షాన మేడే కరపత్రం విడుదల చేయడం జరిగింది. మే ,ఒకటో తేదీన బోయిన్పల్లి,మండల కేంద్రంలో జరిగే మేడే,జెండా కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు పక్షాన కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు హమాలి సంఘ అధ్యక్షులు, కుడుదు ల అంజయ్య, సట్ట లచ్చయ్య, నాగరాజు, బిట్ల ప్రవీణ్, మల్లేషం, రాకం అనిల్, పెంజర్ల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి

-గోవు పరిరక్షణ బోర్డ్ ఏర్పాటు చేయాలి
-ఆత్మకూర్ తాహసిల్దార్ కు వినతిపత్రం



ఆత్మకూరు: ఏప్రిల్ 27, (తెలంగాణ పత్రిక):

గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని గోవు ఆరాధన ఉద్యమ ప్రతినిధి ఇరుసడ్ల సదానందం డిమాండ్ చేశారు. గో ఆరాధన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గో ప్రేమికులు వినతిపత్రాలు సమర్పించారు.రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రులకు పంపాల్సిన వినతిపత్రాలను తహసీల్దార్ కార్యాలయం ద్వారా డిప్యూటీ తహసీల్దార్ భాస్కర మూర్తికి అందజేశారు.ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. అలాగే గో సేవ కోసం కేంద్ర స్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావడంతో పాటు గో సేవా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని సూచించారు. గో పరిరక్షణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, వికాస తరంగిణి జిల్లా కార్యవర్గ సభ్యుడు మరియు సీనియర్ జర్నలిస్టు పోలు రాజేష్ కుమార్, బీజేపీ ప్రధాన కార్యదర్శి బయ్య పైడి ఆచార్య, ఉప్పునూతల శంకర్, భాష బోయిన సాగర్, గుండెబోయిన కుమార్, బూర దశరథం, పులిచేరి పైడి, పెరుమాళ్ళ స్వామి, సంగే కుమారస్వామి, టెంకుకురాల రామారావు, మంద రవి, కాటబత్తిని శీను, కొర్నెల్ చంద్రమౌళి తదితర గో ఆరాధకులు పాల్గొన్నారు.

## సంకెపల్లి గ్రామ ఇండ్ల నష్ట పరిహారం అందజేయాలి

-కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన సర్పంచ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక

సంకెపల్లి గ్రామంలో పెండింగులో ఉన్న 45 ఇండ్ల నష్టపరిహారం, 18 సం॥ల ఆడపిల్లల 2లక్షల ప్యాకేజ్ ఇప్పించుట కొరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు సర్పంచ్ వినతి పత్రం అందజేశారు సంకెపల్లి గ్రామంలో గల 45 ఇండ్ల యొక్క నష్టపరిహారం,18 సంవత్సరముల ఆడపిల్లల ప్యాకేజ్ ఇస్తామని ప్రభుత్వ అధికారులు, రాజకీయనాయకులు అనేక వాగ్దానాలు చేశారు. కాని ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు, నష్టపరిహారం రాకా మా సంకెపల్లి గ్రామంలో 45 ఇండ్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అవార్డు చేసి చాలా రోజులు గడుస్తున్నాయి, కానీ ఇంతవరకు పరిహారం మాత్రం అందలేదు. ఈ విషయం పై అనేక మార్లు ఎమ్మెల్యే వద్దకు వెళ్ళాము కానీ వారు మాత్రం చేద్దాం అనుకుంటు కాలయాపన చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కలుగ జేసుకోని మాకు తొందరగా నష్టపరిహారం అందజేసి తగిన న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## మక్కలు -- వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**ఆత్మకూరు, ఏప్రిల్ 27: (తెలంగాణ పత్రిక):**

రైతులకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ధాన్య కొనుగోలు కార్యక్రమంలో భాగంగా, సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నీరుకుళ్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో కటాక్షపూర్, నీరుకుళ్ల గ్రామాలలో మక్కలు, వడ్ల కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్యవర్తుల సమస్యలు లేకుండా రైతులు నేరుగా తమ దిగుబడిని కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవచ్చని పేర్కొన్నారు. అలాగే కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అధికారులు వెల్లడించారు. తూకం, తేమ కొలిచే యంత్రాలు, తాగునీరు, నీడ వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు తమ పంటలను విక్రయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, సర్పంచులు షబానా గఫూర్, తడక నీరజ, తోట లత కుమారస్వామి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పిఏసిఎస్ సభ్యులు, గ్రామ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజాంసాగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం విజయవంతం




**జుక్కల్ ఆర్సి / తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 27**

నిజాంసాగర్ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను వివరించారు. అలాగే భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చండూరు, తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27**

చండూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ 26 సంవత్సరాల వేడుకలను సోమవారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న మాట్లాడుతూ.. 2001 ఏప్రిల్ 27న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హైదరాబాద్ లోని "జలదృశ్యం" వద్ద పార్టీ స్థాపించిన రోజు నుండి ఇవాల్టికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ప్రారంభించి, ఇది కేవలం వ్యక్తి పార్టీ కాకుండా, తెలంగాణ అంచనాలు నిధులు--నీళ్లు--నియామకాలు అనే చైతన్యం కలిగిన ప్రజా పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని పునరుజ్జీవింపజేసి, దశాబ్దాల కలను 2014లో నిజం చేశారని, తెలంగాణకు ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంలో మొదటగా తెలంగాణ ప్రజలకు, ఉద్యమకారులకు, పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రాబోయే రెండు సంవత్సరాల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసే వరకు అలుపెరగకుండా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్, మాదగోని వెంకటేశం, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న గౌడ్, కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేకంపల్లిలో ఘనంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి........**

**నర్సంపేట/దుగ్గొండి/ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక**

బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, నర్సంపేట అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు, దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన గ్రామ పార్టీ అధ్యక్షులు నిరటి మురళి , నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా గులాబీ జెండా అలుపెరుగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన జెండా అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా బి ఆర్ ఎస్ జెండా అని కొనియాడారు, ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్



మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేశామని తెలిపారు. కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసింది. రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైంది. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించిందని. కొనియాడారు, ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ నిలిచిపోయిండని అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా పార్టీ విస్తరించింది. కానీ దురదృష్టవశాత్తూ 2023 ఎన్నికల్లో ఓటమి పాలయ్యం. ఇప్పటికీ కేసిఆర్ మీద నమ్మకం ఉంది. కేసీఆరే మళ్లీ సీఎం కావాలని జనం కోరుకుంటోంది. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా మళ్లీ బంపర్ మెజారిటీతో అధికారంలోకి వస్తాం. ఉద్యమంలో కూడా మమ్మల్ని కించపరిచారు. కించపరిచే వారి ముఖాలే నల్లబడే విధంగా తెలంగాణను



సాధించుకున్నాం, మేమేనాడు కుంగిపోలేదు. ఇప్పుడూ అదే ధైర్యంతో ఉంటాం. అమరవీరుల త్యాగం మరువలేనిదని. వారి ఆకాంక్షల సాధనే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకెళ్తుందఅని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు ఇజ్జగిరి రాజన్న , తౌటు విజయ రవి, ఇజ్జగిరి మమత రంజిత్, ఇసంపల్లి సులోచన సిమన్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నిరటి మురళి, యూత్ అధ్యక్షులు జన్ను మనోజ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**ఆత్మకూరు: ఏప్రిల్ 27, (తెలంగాణ పత్రిక):**

భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జై తెలంగాణ , జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. వాహనదారులకు స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్టాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసుకున్నామని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అరిగోసపడుతున్నారని , తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. ప్రజలంతా బాపు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో ,తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో ఉద్యమం కొనసాగిందని గుర్తు చేశారు.. 26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూనాకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే పదాలకే కొత్త భాష్యం చెబుతూ దేశానికే మార్గదర్శకంగా బీఆర్ఎస్ నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు, కాంతాల కేశవరెడ్డి, రేవూరి సుధాకర్ రెడ్డి, వంగాల భగవాన్ రెడ్డి, సావురే రాజేశ్వరరావు, రవి యాదవ్, పొగాకుల సంతోష్, ఎండి అంకుష్, నత్తి కరుణాకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బోయినపల్లి మండల కేంద్రంలో ఐఐహెచ్‌టి టెక్స్టైల్ కోర్స్ పై అవగాహన

**-స్టూడెంట్స్ సద్వినియోగం చేసుకోవాలి: వేముల మార్కండేయ**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని పవర్లూమ్ ఇండస్ట్రీ కార్మికులకు ఆదివారం ఉదయం 11 గంటలకు నేతన్నల కోఆర్డినేటర్ వేముల మార్కండేయ ఆధ్వర్యంలో ఐఐహెచ్‌టి టెక్స్టైల్ కోర్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐహెచ్‌టి కోర్స్ బ్రోచర్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆసాముల సంక్షేమ సంఘం అధ్యక్షులు దూస జనార్ధన్, వస్త్ర ప్రొడ్యూసర్ యజమాని ఆడెపు రాజమౌళి, పద్మశాలి నేషనల్ సేవాదళం కన్వీనర్ దేవసాని శ్రీనివాస్, బోయినపల్లి పీఎల్ మ్యాక్స్ అధ్యక్షులు దూసా జనార్ధన్, హనరరీ అధ్యక్షులు శ్రీపతి రవీందర్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ డిపార్ట్‌మెంట్ జూనియర్ అసిస్టెంట్ గడ్డం అజయ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 23 సంవత్సరాల లోపు 10వ తరగతి పాస్ అయిన స్టూడెంట్స్ ఈ టెక్స్టైల్ కోర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన స్టూడెంట్స్ కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి యూత్ ముందుకు రావాలని, గ్రామీణ ప్రాంతాల స్టూడెంట్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వేముల మార్కండేయ తెలిపారు. కోర్స్ పూర్తయ్యాక కెరీర్ ఆపర్చునిటీస్ విస్తృతంగా ఉన్నాయని వివరించారు. హ్యాండ్లూమ్ సర్వీస్ సెంటర్స్, పవర్లూమ్ సర్వీస్ సెంటర్స్, సెంట్రల్ సిల్క్ బోర్డ్, టెక్స్టైల్ పార్క్స్, గవర్నమెంట్ మరియు ప్రైవేట్ సెక్టార్లలో అనేక జాబ్ ఆపర్చునిటీస్ ఉన్నాయని తెలిపారు. 2026--27 అకడమిక్ ఇయర్‌కు అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు తెలియజేసి, అర్హులైన స్టూడెంట్స్ వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఉచిత అప్లికేషన్ ఫార్మ్స్ అందజేస్తున్నామని తెలిపారు.



ప్రతి స్టూడెంట్‌కు స్టేట్ గవర్నమెంట్ నుండి నెలకు 2500 స్కాలర్షిప్ అందజేయబడుతుందని, చురుకైన హ్యాండ్లూమ్ కార్మికుల పిల్లలకు సెంట్రల్ టెక్స్టైల్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో అదనంగా 5000 స్కాలర్షిప్ కూడా లభిస్తుందని చెప్పారు. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, ఆధునిక ల్యాబ్ సదుపాయాలతో నాణ్యమైన ట్రైనింగ్ అందించబడుతుందని, టెక్స్టైల్ సెక్టార్ వ్యవసాయం తర్వాత పెద్ద ఉపాధి కల్పించే ర ంగమని, యూత్ పెద్ద ఎత్తున ఈ రంగంలోకి రావాలని వేముల మార్కండేయ పిలుపున పిలుపునిచ్చారు

# గోమాతను దేశమాతగా ప్రకటించాలి: గోశాల ట్రస్ట్ చైర్మన్

**ఇల్లంతకుంట ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక**

గోమాతను దేశమాతగా, ఆరాధ్య దేశ దేవతగా ప్రకటించి ప్రత్యేక గో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని శ్రీకృష్ణ గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గో ఆరాధన దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ రాచకట్ల సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రాతినిధ్యం చేస్తూ ఈ వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవధను నిషేధించి 1977 చట్టంలోని సెక్షన్లు 5, 6, 8, 11ను కఠినంగా అమలు చేయాలన్నారు. ప్రతి జిల్లా, గ్రామంలో గోశాలల ఏర్పాటు, గో ఆధారిత వ్యవసాయానికి ప్రోత్సాహం, గోమూత్రం, గోమయంపై పరిశోధన సంస్థల ఏర్పాటు, గోశాలలకు ప్రభుత్వ భూమి కేటాయింపు, పంచగవ్య విక్రయ కేంద్రాల ఏర్పాటు చేయాలని కోరారు. దేశీ



గోవుల రక్షణకు చర్యలు తీసుకుని ఇంటింటికీ గోవును అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో పాలు, నెయ్యి అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు, సర్పంచ్ మామిడి రాజు, సంయుక్త కార్యదర్శి కూనబోయిన బాలరాజు, సభ్యులు నారెడ్డి కిషోర్‌రెడ్డి, నారెడ్డి మహేందర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, కీసరి కనకయ్య, మాజీ సర్పంచ్ జితేందర్‌గౌడ్, అనిల్, సుధాకర్‌రెడ్డి, ఎర్రోజు గోపాల్‌చారి, బాలనాగచారి, బాబు, ప్రభాకర్, గోసేవకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
మంగళవారం
ఏప్రిల్ 28, 2026
కరీంనగర్



# కోటగిరిలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో.....

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27 .

కోటగిరి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ 26వ. ఆవిర్భవ దినోత్సవ వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ 25వ. వసంతాలను పూర్తి చేసుకొని 26వ. వసంతంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పార్టీ అధ్యక్షులు ఎం.ఏ . సమీర్ భారత రాష్ట్ర సమితి జెండాను ఆవిష్కరించారు. అనంతరం బి పార్టీ మండల నాయకులు తెల్ల రవికుమార్ మాట్లాడుతూ.... 2001 వ. సంవత్సరంలో కెసిఆర్ ఒక్కడై తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడు పదవులను గడ్డిపరకల వదిలిన మహా నాయకుడు అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం ఆయన ఢిల్లీ గోడలను బద్దలు కొట్టి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ పార్టీ స్థాపించి ఎన్నో ఉద్యమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలలో నడిపించిన నాయకుడు



కెసిఆర్ అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు చేతను ఇస్తూ అభివృద్ధి బాటలో నడిపించిన నాయకుడు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెంది పార్టీలోని సీనియర్ నాయకులను పార్టీనీ విడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టేది గులాబీ జెండా బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హరీష్ రావు కేటీఆర్ లకు మండల కేంద్రంలోని గ్రామ గ్రామాన ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర ఆది నాయకత్వానికి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. అనంతరం జై కేసీఆర్ అంటూ



పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సమీర్ మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు తేల్ల రవికుమార్ మాజీ ఎంపీటీసీ ఫరూక్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కొత్తపల్లి అశోక్ రెడ్డి కప్ప సంతోష్ నజీర్ గంగా ప్రసాద్ గౌడ్ బొట్టే గజేందర్ చిన్న అరవింద్ ఉమాకాంత్ గగన్ విజయ్ రాజు హస్గుల రవి వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

-మే డే స్ఫూర్తితో లేబర్ కోడలు తిప్పికొడదాం...........
-నాడు బ్రిటిష్ పన్నులు
-నేడు బిజెపి పన్నులు......
-మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి
-రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి

నర్సంపేట/దుగ్గొండి/ ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక

ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో 140వ మే డే ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో హమాలి కార్మికులతో కలిసి మేడే పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన వరంగల్ జిల్లా రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి.ఈ సందర్భంగా రైతుకుల్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి మాట్లాడుతూ చికాగో పోరాట అమరవీరుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న, ఎన్నో ఉద్యమాల్లో కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలు ప్రారంభించిందని ఆ వెలుగులోనే కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా అమలు చేస్తుందని పేర్కొన్నారు, చికాగో అమరవీరుల స్ఫూర్తితో మేడే రోజున ఎనిమిది గంటల పని దినం సాధించుకుంటే ఇప్పుడు ఉన్న నరహంతక బిజెపి ప్రభుత్వం 12 గంటల పని విధానం తీసుకురావాలని కుటీల ప్రయత్నాలు చేస్తుందని దీన్ని కార్మిక వర్గం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు........




విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కార్పొరేట్ కంపెనీలకు అనుగుణంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి, పని గంటల పెంపు, సమ్మె హక్కును కాలరాస్తూ అతి తక్కువ వేతనాలతో కార్మిక వర్గానికి పని లేకుండా చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తుందని కామ్రేడ్ జక్కుల తిరుపతి దుయ్యబట్టారు . యూనియన్ పెట్టే హక్కు లేకుండా ప్రశ్నించే హక్కు లేకుండా కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తుందని దీని వెలుగులోనే 140వ మే డే ను కార్మిక వర్గం స్ఫూర్తిగా తీసుకొని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, నియంతలా వ్యవహరిస్తున్నమోడీ ప్రభుత్వానికి కార్మిక వర్గం ఒక తాటిపైకి వచ్చి తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని కామ్రేడ్ జక్కుల తిరుపతి కోరారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గం పై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా జరుగు ఆందోళన కార్యక్రమాల్లో కార్మిక వర్గం ముందు వరుసలో ఉండాలని కోరారు. దేశంలో ప్రశాంతమైన వాతావరణంలో కలిసిమెలిసి బతుకుతున్న కార్మిక వర్గంపై ప్రజలపై దేశ ప్రజలను కుల మతాల పేరుతో విభజించి మనుషుల మధ్య తగాదాల సృష్టించి మతాల పేరుతో ప్రజలను విభజించాలనే కుటీల ప్రయత్నాలు చేస్తుందని దీన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు సంఘటితమై వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని వారన్నారు. మే డే ను కార్మిక దినోత్సవం గా ప్రతి గ్రామాన కార్మిక వర్గం అంత జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు... ఈకార్యక్రమంలో అమాలి యూనియన్ అధ్యక్షులు గట్టి కొప్పుల ఐలయ్య ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన రాజేందర్ కానుగుల కోటి, పొన్నం ప్రేమ సాగర్ ,పొన్నం మమ్ముట్టి, కొత్తూరి ఐలయ్య, మట్టేవాడ పవన్, కొలుగూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ప్రారంభం

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 27

ఈ సందర్భంగా జిల్లాలో స్వీయ గణనపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనను రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన, రెండవ విడతలో జనాభా గణన నిర్వహిస్తారని వివరించారు. ఆధునిక డిజిటల్ సాంకేతికత ద్వారా ఖచ్చితమైన, పారదర్శకమైన డేటా సేకరణ జరుగుతుందని, ఇందుకోసం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.ఈ నెల 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించబడిందని, ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున స్పందించి తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ముఖ్య కార్యాలయాలలో జనగణన అవగాహన కోసం ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ప్రజలు ఈ సెల్ఫీ పాయింట్ల వద్ద ఫోటోలు తీసుకొని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకోవడం ద్వారా మరింత అవగాహన పెంపొందించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వయంగా తన కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి స్వీయ గణన పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ ఇదే విధంగా ముందుకు వచ్చి స్వీయ గణనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్వయంగా మాట్లాడుతున్న వాయిస్ సందేశాల ద్వారా జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాలలో ఈ వాయిస్ సందేశాలను విస్తృతంగా ప్రసారం చేసి ప్రతి ఇంటికీ సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మే 10వ తేదీ వరకు ఎస్ సి.సెన్సస్.గవ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక మొబైల్ నెంబర్ ఉపయోగించి 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసి సమీక్ష అనంతరం సమర్పించాలని సూచించారు.వివరాలు పూర్తి చేసిన తరువాత హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల ఐడీ నెంబర్ వస్తుందని, దానిని భద్రపరచుకోవాలని తెలిపారు.మే 11వ తేదీ నుండి ఇండ్ల గణనలో భాగంగా అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ఈ ఐడీ నెంబర్ అందించాలని, అవసరమైతే మార్పులు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు సరైన, నిజమైన సమాచారం అందించాలని కోరారు.జనాభా ప్రాతిపదికగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ




పథకాలు అమలు అవుతాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్ టీచర్‌కు సహచరుల అండ: రూ.30 వేల సాయం

ఇల్లంతకుంట ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట, మండలం జవారిపేట గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు దామెర స్వామి ఐదు రోజుల క్రితం అధిక రక్తపోటుతో కోమాలోకి వెళ్లారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం కోసం మరింత ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.ఇద్దరు చిన్నారులున్న స్వామి కుటుంబం పేదరికంలో ఉండటంతో వైద్య ఖర్చులు భారంగా మారాయి. విషయం తెలుసుకున్న ప్రైవేట్ టీచర్స్ మండల మాజీ అధ్యక్షుడు నాగసముద్రాల బాలకృష్ణ, ఉపాధ్యాయులు మహేందర్, మనోజ్, పూర్వ విద్యార్థులు, స్నేహితులు స్పందించారు. ఆసుపత్రిలో స్వామిని పరామర్శించి కుటుంబానికి రూ.30,000 ఆర్థిక సాయం అందించారు.దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. సాయం అందించాలనుకునే వారు 9177452963 నంబర్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మచ్చ బాబు, తిప్పారపు వంశీ, రాజశేఖర్, ప్రవీణ్



పాల్గొన్నారు

# ప్రజావాణిలో కొత్తపల్లి సర్పంచి ఫిర్యాదు

-ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి సమాచారం ఇవ్వకుండా అవమానించారని
-సదరు సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్న సర్పంచి



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 27:(తెలంగాణ పత్రిక)

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి గ్రామ ప్రథమ పౌరురాలైన తనకు సమాచారం ఇవ్వకుండా కేంద్రం ప్రారంభించారని, దీంతో తనకు అవమానం జరిగిందని, ఈ విషయమై సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకొని, మరల పునరావృతం కాకుండా చూడాలని సదరు గ్రామ సర్పంచ్ మెదక్ కలెక్టర్ రేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇట్టి కొనుగోలు కేంద్రం ప్రారంభానికి గ్రామ ప్రథమ పౌరురాలైన పద్మకు సమాచారం ఇవ్వకుండా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో అవమానం జరిగిందని సదరు సర్పంచి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటన మరలా పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగన్, సర్పంచులు గురుమూర్తి గౌడ్, శ్రీనాథ్ రావు, శ్రీనివాస్, నరసింహ గౌడ్, నాయకులు సోములు, వెంకట్రాంరెడ్డి, రాము, రామకృష్ణ, దుర్గా దాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళల ఆర్థిక సాధికారతకు భారీ ఊతం

-ప్రభుత్వ కుట్టు మిషన్ పథకాన్ని ప్రశంసించిన అడువాల జ్యోతి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 27



తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీ) మహిళల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకంపై మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో ప్రభుత్వం బీసీ వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 1,000 మందికి 100 శాతం సబ్సిడీతో ఆధునిక కుట్టు మిషన్లు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు. నైపుణ్యం ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని స్వయం సమృద్ధి సాధించవచ్చని, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి పథకాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# గోవులను జాతీయ మాతగా ప్రకటించాలి



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27.

గోవులు భవిష్యత్తులో అంతరించిపోకుండా గోవధను నిషేధించేందుకు గోమాతను జాతీయమాతగా ప్రకటించాలని కోరుతూ కోటగిరి పోతంగల్ మండల తాసిల్దార్లకు సంతకాల సేకరణ పత్రాన్ని అందజేశారు. సోమవారం పోతంగల్ కోటగిరి మండలాల్లో గోరక్ష సేవా సమితి ఆధ్వర్యంలో సభ్యులు ర్యాలీలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయాలను ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్లకు సంతకాల సేకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు భాజపా బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కోనేరు శశాంక్ పబ్బా శేఖర్ ఓమన్న పటేల్ సితాలేమోహన్ హంగర్గ హనుమాన్లు సంజీవ్ కుమార్ బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, గోరక్ష సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 27

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పలు ఫిర్యాదులను పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.

# జిహెచ్ఎంసి సమ్మర్ క్యాంప్ 2026 ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్ర నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27,తెలంగాణ పత్రిక.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్ జోన్ పరిధిలో ఏర్పాటు చేసిన 'సమ్మర్ రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. తద్వారా శారీరక, మానసిక దృఢత్వం లభిస్తుందని పేర్కొన్నారు. వేసవి సెలవులను వృధా చేయకుండా, ప్రభుత్వం కల్పించినటువంటి అవకాశాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేసవి శిబిరం ఏప్రిల్ 27నుండి మే 30 వరకు కొనసాగుతుందన్నారు . విద్యార్థులు, ఈ శిబిరంలో పాల్గొని వివిధ క్రీడల్లో శిక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ , శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు , స్థానిక నాయకులు గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్ , మున్సిపల్ ఎక్స్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి , ఎక్స్ కౌన్సిలర్ వెంకటేష్, జహంగీర్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద తుప్రా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


-పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్.



రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక.

శంషాబాద్ మండలం లోని పెద్దతుప్ర గ్రామములో బి.ఆర్.ఎస్. పార్టీ అవిర్భావ దినోత్సవం సంధార్భంగా గ్రామ అధ్యక్షుడు దిద్యాల శశికాంత్ ఆద్వర్యంలో శంషాబాద్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పాల్గోని బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్.పార్టీ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్ , ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్ , వార్డ్ సభ్యులు నల్లొల్ల చెన్నకేశవ్ , నల్లొల్ల అశోక్ , ప్యాక్స్ డైరెక్టర్ దిద్యాల గౌతమ్, మాజీ-వార్డ్ సబ్యులు టి. దాసు,ఉపాధ్యక్షుడు జయం రాజు, కోషాధికారి డి. శ్యామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ. శ్రీశైలం, కార్యవర్గ సబ్యులు ఎన్. కృష్ణ, ఎన్. శ్రీచరణ్, డి. చెన్నకేశవ్, మహమ్మద్ అజం, సి. దాస్, అంకం కుమార్, డి. నరసింహ, కె. గోపాల్ నాయక్, డి. కుమార్, కె. అరవింద్ నాయక్, బి. నాగేష్, ఎ. సత్తయ్య, ఎం. కరుణాకర్, ఎం. కుమార్, ఎ. మహేందర్ నాయక్, సి. రాములు, కె. ప్రవీణ్, సి. లక్ష్మయ్య, ఎ. రాఘవేందర్, ఎ. రాజు, ఎం. దర్శన్, ఎన్. నరసింహ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం రైతులు అధైర్య పడొద్దు





-మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన..........
-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ..

నర్సంపేట/దుగ్గొండి/ ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండల వెంకటాపురం సబ్ సెంటర్ మందపల్లి రోడ్డు తాడిచెట్ల వనం దగ్గర ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన మొక్కజొన్నకు గిట్టుబాటు ధర 2400 అందించే విధంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు..ముఖ్యంగా దుగ్గొండి మండలంలోని రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సమయానికి మొక్కజొన్న కొనుగోలు జరిగేలా అధికారులకు సూచనలు ఇచ్చినట్లు6 తెలిపారు. రైతులు తమ పంటను శుభ్రంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని సూచించారు.. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే అన్నారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్ , గ్రామాల ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు మండల ముఖ్య నాయకులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 27 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన ఉప్పు కేతమ్మ 59/ఈ సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమి గత 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వ భూమిని తమ పేరు మీద పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ ముత్తారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన దిండు. స్వప్న ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం నల్ల పోచమ్మ వాడకి చెందిన రజియా బేగం డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరులో ఘనంగా సనాతన హిందూ ధర్మ సమ్మేళనం

-మండలంలోని అన్ని గ్రామాలనుండి భారీగా విచ్చేసిన హిందువులు...

మంగపేట ఏప్రిల్,27(తెలంగాణ పత్రిక)

మండలంలోని మల్లూరు గ్రామంలో మండల స్థాయి సనాతన హిందూ ధర్మ సమ్మేళనం సనాతన ధర్మ హిందూ సమ్మేళన మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షులు శ్రీధర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి అనంతరం ముఖ్య వక్త గా వరంగల్ విభాగ కార్యవహ శ్రీ గద్దె రమేష్ విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూధర్మం ఔన్నత్యాన్ని గూర్చి వివరించారు. హిందూ అంటే మతం మాత్రమే కాదని, ఒక మనిషి ఉన్నత విలువలతో ఎలా ఉండాలి నేర్పించే గొప్ప జీవన విధానమని తెలిపారు. ప్రపంచీకరణ ప్రభావంతో, పాశ్చాత్య సంస్కృతి వ్యామోహంలో మన విలువలను మనం మర్చిపోవద్దని యువతకు పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బాధ్యత యువత భుజ స్కందాలపై ఉన్నదని, యువత శ్రీ రాముని ఆదర్శంతో, శ్రీ కృష్ణుని గీతా బోధనతో మన సనాతన ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సేవికా సమితి కార్య వర్గ శ్రీమతి మంజుల వాణి మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో ఉన్న మహిళా మణి ఆడబిడ్డగా గరిటె పట్టి కుటుంబాన్ని నడపడమే కాకుండా అవసరమైతే గాండీవం పట్టి దేశ రక్షణ కోసం ఆదిపరాశక్తిగా ఎదగాలని సూచించారు. అనంతరం శ్రీ శ్రీ జగజ్జనని జగదాంబాదేవి, శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ పీఠాధిపతి కిషన్ మహారాజ్ మాట్లాడుతూ మన హిందూ



ధర్మంలో ఎక్కడా కులం అనే ప్రస్థావన లేకుండా హిందూ గళమే బలంగా ధర్మ సంస్థాపనకు ముందుకు కదలాలని, మన హిందూ ధర్మంలో ఆలయాల్లో ఉన్న దేవుళ్లు, గ్రామ నడి బొడ్డున ఉన్న గ్రామ దేవతలు అందరి ఆశీస్సులతో మనమంతా విడిగా ఉండి హిందువులమని చెప్పుకోకుండా కలివిడిగా ఈ విశ్వ మానవాళికి ప్రియ బంధువులుగా జీవిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన హనుమాన్ మాల ధారులు హనుమాన్ చాలీసా పారాయణశీ తో మల్లూరు గ్రామ పరిసరాలను హోరెత్తించగా సభా ప్రాంగణంలో సభికుల జై శ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలనుండి విచ్చేసిన చిన్నారులు భక్తి గీతాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన అతిథులను కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పూజారి శ్రీనివాస్, కార్య నిర్వాహకులు వెంకట్, ఉపాధ్యక్షులు హరీష్, నారాయణ, యర్రంకని ఆనందం, మంచర్ల మనేష్ తదితరులు, మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన హిందూ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడెం యువతకు టీ-షర్ట్స్ ల పంపిణీ

-ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ ఆధ్వర్యంలో

గంగారంమండలప్రతినిధి ఏప్రిల్ 27. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రం పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశంతో, మర్రిగూడెం లయన్ యూత్ క్లబ్ క్రికెట్ క్రీడాకారులకు స్వంత ఖర్చులతో, గ్రామ పంచాయతీ ఆవరణలో టీ-షర్ట్స్ పంపిణీ చేసిన, మర్రిగూడెం ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, మానసిక ఉల్లాసం కోసం క్రీడాల్లో పాల్గొనాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమం లో మర్రిగూడెం దొర పులసం శివ కుమార్, సువర్ణపాక సత్యనారాయణ, లయన్ క్లబ్



యూత్ అధ్యక్షుడు పులసం వికాస్, మద్దెల రజింకాంత్, సువర్ణపాక సురేష్, సువర్ణపాక భరత్, పులసం రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని గర్ల్స్ హై స్కూల్‌లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం





-విద్యార్థులకు కంప్యూటర్, ఏ 1& రోబోటిక్స్ శిక్షణ
-రెండు సెషన్లలో తరగతుల నిర్వహణ
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి , ఏప్రిల్27 ( తెలంగాణ పత్రిక )

మంథని గర్ల్స్ హై స్కూల్‌లో సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌ను ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. మొత్తం 65 మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకుని శిక్షణలో పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజుకు రెండు సెషన్లలో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. “సూపర్ సమ్మర్ ” పేరుతో కంప్యూటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ 1, రోబోటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంథని జడ్పీ హై స్కూల్ (గర్ల్స్)లో ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్ నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీహెచ్‌ఎస్ (జి) మంథని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్పీ రవీందర్, డి.కుమార్, కె.శ్రీనివాస్, విజయ్, చ.శ్రీనివాస్, సీఆర్పీ రాధిక, టీ-ఫైబర్ బృందం (జె.ఎస్. రాహుల్ ఆధ్వర్యంలో) పాల్గొన్నారు.ఈ “సూపర్ సమ్మర్ ” క్యాంప్ 5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఐటీ ఽ ఈసీ శాఖకు చెందిన టీ-ఫైబర్ మరియు సూపర్ టీచర్ సంస్థల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, డిజిటల్ అంతరాన్ని తగ్గించి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను సరదాగా అందించడమే లక్ష్యంగా నిర్వహించబడుతోంది. జిల్లాలో ఒక నెలపాటు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. మంథని, రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాల్లో ఒక్కో వారంగా క్యాంప్ నిర్వహించి, మే 26న పెద్దపల్లి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**షెడ్యూల్ వివరాలు:**

మంథని : ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు
రామగుండం : మే 3 నుండి మే 9 వరకు
పెద్దపల్లి : మే 10 నుండి మే 16 వరకు
సుల్తానాబాద్ : మే 17 నుండి మే 23 వరకు
జిల్లా స్థాయి పోటీలు : మే 26, పెద్దపల్లి కలెక్టరేట్

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇటువంటి శిక్షణలు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని . జిల్లా కలెక్టర్ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# వేసవి తీవ్రతలో ప్రజావాణి అర్జీదారులకు ఉపశమనం కలిగించేందుకు ఉచిత మజ్జిగ పంపిణీ





-మిషన్ వాత్సల్య స్టాల్ ద్వారా బాలల సంక్షేమంపై అవగాహన పెంచాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 27 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ రాంరెడ్డితో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా దూర ప్రాంతాల నుండి తమ సమస్యల విన్నపం కోసం కలెక్టరేట్‌కు వచ్చే సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఉచిత మజ్జిగ పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అంతకంటే ముందు, కలెక్టరేట్ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిషన్ వాత్సల్య - బాలల పరిరక్షణ సేవలుస్టాల్‌ను కలెక్టర్ ప్రారంభించారు. బాలల హక్కుల రక్షణ, అనాథ పిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్పాన్సర్‌షిప్ (ఆర్థిక సహాయం), పిల్లల దత్తత వంటి అంశాలపై అర్హులకు సరైన సమాచారం చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ జి.కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లి పిఎసిఎస్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలి.
-ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం స్వీకరించాలి
-తూకం, తేమ కొలతలు సక్రమంగా నిర్వహించి వెంటనే రశీదులు ఇవ్వాలి




పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-27 (తెలంగాణ పత్రిక )

రైతుల నుండి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.సోమవారం సుల్తానాబాద్ మండలంలోని సుగ్లంపల్లి పిపిసి సెంటర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఈ రోజు సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రైతులు తీసుకువచ్చే ధాన్యం తప్పనిసరిగా ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని తెలిపారు. కేంద్రాల్లో తూకం, తేమ శాతం కొలతలు సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా రైతులకు రశీదులు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా, ధాన్యం మిల్లులకు పంపించే ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఓపీఎంఎస్ లో వివరాలు సకాలంలో నమోదు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని పిపిసి ఇంచార్జ్‌లకు తెలిపారు. ఈ సందర్శనలో డి. ఎం.శ్రీకాంత్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు ,పాల్గొన్నారు.

# గులాబీ శోభతో కదిలిన ఆత్మకూరు... బీఆర్ఎస్ వేడుకలు జోష్‌గా



ఆత్మకూరు, ఏప్రిల్ 27: (తెలంగాణ పత్రిక):

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆత్మకూరు మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపన నుంచి రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రైతుల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని, నాయకత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి యువజన బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి డబ్ల్యూ ఏ క్వార్టర్స్ కౌన్సెలింగ్‌లో క్వార్టర్స్ పొందిన ఉద్యోగులకు అలాట్‌మెంట్ ఆర్డర్లు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27

23-04-2026 న నిర్వహించిన ఎన్ సి డబ్ల్యూ ఏ క్వార్టర్స్ కౌన్సెలింగ్‌కు సంబంధించి సోమవారం సూపర్వైజ్ స్టాఫ్‌కు జనరల్ మేనేజర్ హౌస్ అలాట్‌మెంట్ కమిటీ యూనియన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్స్ పొందిన కొంతమంది ఉద్యోగులకు క్వార్టర్స్ అలాట్‌మెంట్ ఆర్డర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సంస్థ కల్పించిన ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని, విధుల పట్ల మరింత నిబద్ధతతో పనిచేస్తూ సంస్థ ఉత్పత్తి వృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం నివాస సౌకర్యాల మెరుగుదల కోసం సింగరేణి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, అర్హత, సీనియారిటీ కేటగిరి ప్రామాణికంగా నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. అర్హులైన ఉద్యోగులకు న్యాయబద్ధంగా క్వార్టర్స్ కేటాయించడం ద్వారా సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. హౌస్ అలాట్‌మెంట్ కమిటీ సభ్యులు యూనియన్ ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమం సాఫల్యవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఏజీఎం (పర్సనల్) మోహన్‌రావ్ ఏజీఎం ( సివిల్) రామకృష్ణ ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య ఎన్ ఐ టి యు సి రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్ ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ పశువుగా ప్రకటించాలి



ముధోల్: 27ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

హిందువుల ఆరాధ్య దైవం, గోమాతను జాతీయ పశువుగా ప్రకటించాలని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గో సమ్మన్ ఆహ్వాన్ అభియాన్ పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాత సంరక్షణ ప్రతి భారతీయుని పవిత్ర బాధ్యత అని అన్నారు. దేశవ్యాప్తంగా గోహత్యలను అరికట్టి కఠిన మైన చట్టాలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాష్ట్రపతి, గవర్నర్, తహసిల్దార్ లకు వినతులను పంపించడం జరిగిందన్నారు. గో సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యతను ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే గోమాతను జాతీయ పశువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక లో ఘనంగా సాగిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-వీణవంక టౌన్ అధ్యక్షులు తాళ్ల పెల్లి మహేందర్ గౌడ్..




వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 27 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన బిఆర్ఎస్ నాయకులను బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంచుతూ ఘనంగా జరుపుకున్నారు. వీణవంక మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షులు, ఉప సర్పంచ్ తాళ్ల పెల్లి మహేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంచుతూ ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, గ్రామ గ్రామాన తెలంగాణ ఉద్యమాన్ని, ఉప్పెనలాగా ఉదృతం చేసి, మేధావులను, విద్యార్థులను , ఉద్యోగులను, ఉద్యోగ సంఘాలను, కవులు, కళాకారులను సంఘటితం చేసి,సకలజనుల సమ్మెతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడల్వంచి, తెలంగాణ సాధించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి పది సంవత్సరాలు కేసీఆర్ పాలనలో పల్లెలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడుతుందని, మళ్లీ వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, యువ నేతలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ లో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి

**-అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27.



బీర్కూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ హరతులు పట్టి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూలమాలలు వేసి జై భీమ్ నినాదలు హోరోత్తించి గౌరవ అతిథులను సన్మానం జరుపుకొని సభను సందేశలతో ముందుకు తీసుకెళ్లడం జరిగింది... ఈ సభలో ముఖ్యఅతిధులు గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, యువజన నాయకులు మియాపూరం శశికాంత్, టీచర్ ఖలీల్ హైమద్, అయ్యల సంతోష్, ఏఎసై అమృ సార్, వార్డ్ మెంబర్ రఘు లు సందేశలు ఇవ్వడం జరిగింది... ఇందులో భాగంగానే విద్యార్థిని నాలాజేరు రిషిత అంబేద్కర్ గురించి సందేశాన్ని ఇస్తూ, అంబెద్కర్ మన భారత దేశం కోసం అణగారిన వర్గాల ప్రజల కోసం, కుల మత వర్గాలు లేని సమాజశీ కావాలనే లక్షంతో పోరాడడం జరిగిందన్నారు.అదేవిధంగా క్యాస్ట్ సిస్టమ్ పోవాలని, కులం నిర్మూలన జరగాలని అనేక విధాలుగా పోరాడి మన దేశ ప్రజల కోసం అత్యాఅద్భుతమైన రాజ్యాంగన్ని మనకు అందించారాని, నేటి యువత మన డాకర్ బి. ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఈ సందర్బంగా తెలియజేయడం జరిగింది.... ఈ కార్యాక్రమంలో బీర్కూర్ గ్రామ ప్రజలు, అంబేద్కర్ యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



ముధోల్: 27ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండలంలోని కారేగాం గ్రామంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో గ్రామానికి చెందిన మూడో వార్డ్ సభ్యులు కాసరం శ్రీకాంత్ ఉపాధి హామీ కూలీలకు ఎండ వేడిమి లో ఉపశమనం కొరకు సోమవారం మజ్జిగ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయం పూట వచ్చి పనులను చేసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నాగన్న, మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి, బొల్లారం నర్సింలు, పరమేష్, సాయి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### చందానగర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-బీ.ఆర్.ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ నాయకుల శుభాకాంక్షలు**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి ఏప్రిల్ 27,(తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక బీ.ఆర్.ఎస్ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేసి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ, శ్రీకాంత్, రాజన్న, సలీం, చందర్ రావు, గౌస్, రామ రావు, బాబా, దివ్య రెడ్డి, సునీత, ప్రమోద్, సగేష్ రెడ్డి, శ్రీనివాస్, శివ శంకర, ఇబ్రహీం, అనంత రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు..

### ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావు

**-డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్**

ముధోల్: 27ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావని డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.పోతన్న యాదవ్ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టుకోవడం ఇలాంటి అభ్యంతరం లేదన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే సీఎం పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత పాలనలో ఎలాంటి ప్రశ్నించని అభివృద్ధి చేస్తున్న సీఎంపై పూర్వ లేక వ్యాఖ్యలు చేయడం ఏంటని మండిపడ్డారు. పార్టీ ఆవిర్భావ సభలో ప్రణాళికపై మాట్లాడటం తప్ప ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఎన్నో కేసుల్లో ఉన్న ఆమె విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సీఎంపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రానున్న రోజుల్లో నిరసన కార్యక్రమాలు తెలుపుతామన్నారు. ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఆశాభవం వ్యక్తం చేశారు.

# అనంతగిరిలో ఘనంగా హిందూ సమ్మేళనం





ఇల్లంతకుంట ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామంలోని దుబ్బ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో ఆదివారం హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు పండుగ లక్ష్మణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బోయినపల్లి ఆశ్రమం శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామి, ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ హాజరయ్యారు. స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వం మానవాళి హితం కోరే ధర్మమని, మతం వేరు ధర్మం వేరని తెలిపారు. హిందూ ధర్మాన్ని, సంస్కృతిని ఆచరించాలని, కుటుంబ పరివర్తనకు మహిళలు కృషి చేయాలని కోరారు. హిందువులు కులాల వారీగా విడిపోకుండా సమైక్యంగా జీవించాలని సూచించారు. పాక సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ సంఘటన కోసమే ఆర్ఎస్ఎస్ ఏర్పడిందని, వందేళ్లుగా దేశభక్తులను తయారు చేస్తోందని పేర్కొన్నారు. పంచపరివర్తనతో కుటుంబ విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు పాటించాలని పిలుపునిచ్చారు. సమ్మేళనంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. సామూహిక భజనలతో కార్యక్రమం కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు, ఇల్లంతకుంట ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి కరికే నవీన్‌కుమార్, కోశాధికారి కంకటి శ్రీకాంత్, సర్పంచులు అరకాల నవీన్‌కుమార్, గొడుగు విఠల్, వంచ చంద్రారెడ్డి, నిర్వాహకులు పరకాల అజయ్, కోల సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేట్ జాతీయ రహదారిపై అగ్నిప్రమాదం ప్రైవేట్ ట్రావెలర్ బస్సు దగ్ధం







**-ప్రయాణికులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం**
**-44వ జాతీయ రహదారిపై రాకపోకలకు అంతరాయం**

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 27 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా మాసాయిపేట జాతీయ రహదారిపై సోమవారం ఉదయం 5 గంటల సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక ప్రైవేట్ ట్రావెలర్ బస్సు పూర్తిగా కాలిపోయింది.పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రైవేట్ ట్రావెలర్ బస్సు రిపేర్ పనుల కోసం మెదక్‌కు తీసుకువచ్చి, మరమ్మతులు పూర్తయ్యాక తిరుగు ప్రయాణంలో ఉండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఘటన సమయంలో బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న వెంటనే రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని దర్యాప్తు కొనసాగుతోందని సీఐ వెంకట రాజా గౌడ్ తెలిపారు.ఈ ఘటనతో కొంతసేపు జాతీయ రహదారిపై రాకపోకలు అంతరాయం కలిగాయి.

# 140 వ మేడే పోస్టర్ల ఆవిష్కరణ

**-భారత కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలను కాపాడుకుందాం**
**-చికాగో అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్ల రద్దుకై పోరాడుదాం**
**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గూడూరు పాకాల కొత్తగూడా గంగారం డివిజన్ నాయకుడు జోగ రణధీర్**

గూడూరుమండల ప్రతినిధి ఏప్రిల్ 27. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని వెంటనే ఆపాలి. ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ. 140వ మేడే పోరాట దినాన్ని కార్మిక వర్గం పెద్ద ఎత్తున నిర్వహించాలని, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని కోరుతూ.. గూడూరులో మే డే పోస్టర్ ను ఆవిష్కరణను. కామ్రేడ్ జోగ రణధీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు జాతీయ నాయకులు విజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ చట్టాలు పెట్టుబడిదారులకు, బడబడ కార్పొరేట్ కంపెనీల అధిపతులకు, దేశ విదేశీ మల్టీ నేషనల్ కంపెనీలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని, రోజు శ్రమిస్తున్న కార్మిక వర్గానికి ఏమాత్రం ఉపయోగపడకపోగా,. వాళ్ల శ్రమను, వాళ్ళ చెమట చుక్కలను, వాళ్ళ రక్తాన్ని దోచుకుని లాభాలు ఆర్జించే వారికి ఉపయోగపడే విధంగా ఉన్నాయని, ఎనిమిది గంటల పని విధానం సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు పూర్తిగా కోల్పోయే పరిస్థితి దాపురించిందన్నారు. దేశం లోని సకల సంపదలను పెట్టుబడిదారులకు, బడా కార్పొరేట్ సంస్థలకు, దేశ విదేశీ మల్టీ నేషనల్ కంపెనీలకు ఎర్ర తివాచీ పరిచి, భారత పాలకవర్గాలు కట్టబెడుతున్నాయని ఆయన విమర్శించారు. పేదలు మరింత పేదలుగా, ధనికులు పెట్టుబడుదారులు మరింత లాభాలను ఆశిస్తూ.. మరింత ధనవంతులుగా ఎదుగుతు ఉన్నారని దేశంలో శ్రమ జీవులు దోపిడి పీడనలకు గురవుతున్నారని అన్నారు. దోపిడి పీడనలకు వ్యతిరేకం గా భారత కార్మిక వర్గం పాలకవర్గాల దుర్నీతికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలను చేయాలని, చికాగో అమరవీరుల స్ఫూర్తి తో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు అయ్యేంత వరకు ఉద్యమించాలని, ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధనీతిని ఎండగట్టాలని, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గూడూరు, పాకాల కొత్తగూడ, గంగారం డివిజన్ నాయకులు జోగ రణధీర్ పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం, గూడూరు డివిజన్ కు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు సిద్ధబోయిన జీవన్, పడిగే శ్రీను, జనార్ధన్, గాలి శ్రీను, వాంకుడోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గోమాతకు గౌరవం దక్కాలి

**-గోవధ నిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలి**

రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లిఏప్రిల్ 27,(తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి: హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్దిపేట జిల్లా పీఠాధిపతులు విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి పేర్కొన్నారు. సోమవారం "గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్" పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డికి గోమాతలతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోశాల ప్రధాన కార్యదర్శి బోనకుర్తి విఠల్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా గోవధ నిషేధ చట్టం ఉన్నప్పటికీ అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్బంధంగా ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, గోమాతకు ప్రత్యేక రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దేశమంతటా గో సేవ సమానంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో గోమూత్రం, ఆవు పేడ వినియోగంపై ప్రత్యేక పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ గో ఆధారిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని రాష్ట్రాల్లో గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, పశుగ్రాస ఉత్పత్తిని పెంచాలని, ప్రతి గ్రామంలో గోశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. గోవుల అక్రమ రవాణా, గోవధకు పాల్పడే వారిపై జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గోశాలలకు స్థానిక పరిశ్రమల సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి హైదరాబాద్ పశ్చిమ జిల్లా యువ ప్రబారి పుట్ట వినయ్ గౌడ్‌తో పాటు బీరంగూడ గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**-ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు.**
**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27

జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం సంబంధిత శాఖల అధికారులు,రీజినల్ మేనేజర్లు, ఏరియా మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన సరఫరా వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో రిటైల్ స్థాయిలో అపోహల కారణంగా అనవసర గందరగోళం ఏర్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ముందస్తు కొనుగోళ్లు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వరి కోత యంత్రాలు, రవాణా లారీలు, వ్యవసాయ యంత్రాలకు ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పెట్రోల్ బంక్‌పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని, తాసిల్దారులు బంకుల రికార్డులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇండెంట్ బుకింగ్ విధానాన్ని ముందుగానే సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన చోట ముందస్తు బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు జరిగే అవకాశం ఉన్నందున అటువంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి ప్రచారాల వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడి అనవసరంగా ముందస్తు కొనుగోళ్లు జరుగుతున్నాయని, జిల్లాలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. రిటైల్ అవుట్‌లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, పారిశ్రామిక అవసరాల పేరుతో అధిక




మొత్తంలో డీజిల్ నిల్వచేసి బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల స్టాక్ వివరాలను వెంటనే సమగ్ర నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా జరిగే పెట్రోల్, డీజిల్ కొనుగోళ్ల రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్లపై పౌరసరఫరాల శాఖతో కలిసి నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు . బ్లాక్ మార్కెట్ లేదా అక్రమ రవాణాలో పాల్గొనేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# స్వీయ గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27

జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఇనుమురేషన్) ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుంచి డిజిటల్ జనగణన నమోదు కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో, సోమవారం రోజున కలెక్టర్ అంకిత్ తన నివాసంలో స్వయంగా స్వీయ గణన విధానంలో తన కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆన్లైన్ ద్వారా స్వయంగా వివరాలను నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా కావడంతో పాటు ఖచ్చితమైన సమాచారం నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకుని



ముందుగానే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మే 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేసిన వారు నమోదు సమయంలో పొందిన యూనిక్ ఐడీ నంబర్‌ను తెలియజేయాలని అన్నారు. స్వీయ గణన చేసిన ప్రతి ఒక్కరు తమకు వచ్చిన ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, తద్వారా ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



ఉండవచ్చని తెలిపారు. జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైందని పేర్కొంటూ, జిల్లా ప్రజలు బాధ్యతతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ కోరారు. జనాభా లెక్కల స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సరైన సమాచారాన్ని అందించడంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు.

# అణచివేత నుండి స్వతంత్రం కల్పించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్






**-పదేళ్లలో రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా నిలిపాం..**
**-ప్రతిపక్షంలో ఉన్న ఎప్పటికీ ప్రజల పక్షమే**
**-రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల, ఏప్రిల్ 27 (తెలంగాణ పత్రిక):

ఆనాటి సమైక్య పాలకుల అణచివేత నుండి స్వతంత్రం కల్పించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేవరుప్పుల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నేటితో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ అని అన్నారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను బిఆర్ఎస్ పార్టీ సంరక్షించిందన్నారు. పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా బీఆర్ఎస్ పార్టీ నిలిపింది అన్నారు. బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణ ను, అభివృద్ధిని ఊహించలేమన్నారు.

బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీకన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచం మొత్తానికి చాటి చెప్పింది గులాబీ జెండానే అంటూ గులాబీ జెండా పుట్టినరోజును రాష్ట్రమంతా ఘనంగా జరుపుకుందన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు, బీఆర్ఎస్ అభిమానులు అందరికీ హృదయపూర్వక బీఆర్ఎస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ఎప్పుడూ ప్రజల పక్షమే అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించానన్నారు. 200 రూపాయల పెన్షన్ 2000 చేసింది బీఆర్ఎస్ పార్టీ అని ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి అందించింది బీఆర్ఎస్ పార్టీ, రైతులకు రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలను అందించింది బీఆర్ఎస్ పార్టీ అని ఆయనన్నారు. ఇంటింటికి తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించింది బీఆర్ఎస్ పార్టీ అని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీల అమలు కోసం ప్రశ్నిస్తూనే ఉన్నామని, మహిళలకు 2,500 ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తలేదన్నారు. 4,000 పెన్షన్ అసలే లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడి ఆదాయం మందగించిందన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య సఖ్యత లేదన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, వీరారెడ్డి దామోదర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల నాయకులు ఏల సుందర్, గుగులోతు రామ్ సింగ్, కూతాటి నరసింహులు, కారు పోతుల బిక్షపతి, సుడిగెల హనుమంతు, తాటి పెల్లి మహేష్, కారు పోతుల యాదగిరి, నవీన్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, బస్వ వెంకన్న, షీలా తిరుమలేష్, బిల్లా యాదవ్ రెడ్డి, గేమ్ నాయక్, తోటకూరి కిష్టయ్య, యువజన, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిమ్మత్ నగర్ లో వివో బిల్డింగ్

## మరోచోటికి మార్చాలని కలెక్టర్ కు ఫిర్యాదు



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 27( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో ఐకెపి సెంటర్ సమీపాన ఇటీవల శంకుస్థాపన చేసిన వివో బిల్డింగ్ ను, ప్రక్కన ఉన్నటువంటి ఖాళీ స్థలంలో నిర్మించాలని కోరుతూ, సోమవారం ప్రజావాణిలో గ్రామస్తులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. హిమ్మత్ నగర్ గ్రామంలో వివో బిల్డింగ్ మూడుసార్లు శంకుస్థాపన చేసిన కలిసి రాకపోవడంపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామంలోని ప్రజలు ఒకే తాటిపై లేకపోవడం వల్ల, గ్రామ సమస్య కలెక్టర్ వరకు వెళ్లడానికి నిదర్శనంగా కనబడుతుంది. ఫిర్యాదు చేసిన గ్రామస్తులు మాట్లాడుతూ... ఐకెపి సెంటర్ సమీపాన చేయడం వల్ల రైతులకు ఇబ్బంది వాటిల్తోందని, పక్కనే కొంత దూరాన ఖాళీ స్థలం ఉందని, ఖాళీ స్థలంలో నిర్మాణం చేపడం వల్ల ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు లేవని, జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి, మహిళా సంఘాలకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టి, వివో బిల్డింగ్ నిర్మాణానికి సహా సహకారాలు అందించాలన్నారు. కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం వివో బిల్డింగ్ ను ఇప్పటికే మూడు సార్లు శంకుస్థాపన చేయడం జరిగిందని, కావాలనే ఐకెపి సెంటర్లో నిర్మాణానికి పూనుకున్నారని అన్నారు. కానీ, గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే, పనులు జరగకుండా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా గ్రామంలో ప్రజా అభిప్రాయం మేరకు, ప్రజా సంక్షేమ ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఫిర్యాదు చేసిన నల్ల కొండల్ రెడ్డి, మారం తిరుపతిరెడ్డి, గెల్లు మల్లయ్య యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాన కొండయ్య గుట్ట తవ్వకాల పూర్తి అనుమతులు రద్దు చేయాలి

**-సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్**



దేవరుప్పుల, ఏప్రిల్ 27 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి గుట్ట వద్ద జరుగుతున్న తవ్వకాల అనుమతులను ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలో మండల సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ గుట్ట త్రవ్వకాల అనుమతులను రద్దు చేసేంతవరకు సిపిఎం పార్టీ పోరాడుతుందన్నారు. గుట్ట పవిత్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల భావాలను దెబ్బతీసే విధంగా తవ్వకాలు కొనసాగించడం సరికాదని హెచ్చరించారు. అనుమతులు రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, పార్టీ మండల కమిటీ సభ్యులు దాసగాని సుమ, కాసర్ల యాదిరెడ్డి, రెడ్డి రాజుల నారాయణ, చింత మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

రాయికల్ మండల ఏప్రిల్ 27(తెలంగాణ పత్రిక)



జగిత్యాల జిల్లా రాయికల్ గో సమ్మాన్ అభియాన్ ఆధ్వర్యంలో దేశీయ గోవును జాతీయ జంతువు గా ప్రకటించాలని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సాధుసంతుల పిలుపుమేరకు గోసంతతిని కాపాడాలని అందుకుగాను గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఈ ఉద్యమం చేపట్టడం జరిగిందని గో ఆరాధన దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రికి కలెక్టర్లకు,మండలం తహసిల్దారులకు గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు.హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే గోవును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తురగ రాజారెడ్డి,గో సమ్మాన్ అభియాన్ నాయకులు ఎనగందుల రమేష్,కాయితి గంగాధర్, సతీష్, శంకర్,శైలంధర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రబోధకి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, ఏప్రిల్ 27, (తెలంగాణ పత్రిక): మండల కేంద్రంలో వెంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తి శ్రద్ధలతో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం వేళ ఆలయంలో ప్రబోధకి కార్యక్రమంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ప్రబంధ సేవా కాలం నిర్వహించగా, భక్తులు భక్తి పరవశంతో పాల్గొన్నారు. తరువాత తీర్థ ప్రసాద గోష్టి ఏర్పాటు చేసి, భక్తులకు తీర్థం, ప్రసాదాలు పంపిణీ చేశారు.సాయంత్రం సమయంలో పరమపదోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు ఆరుట్ల మాదవమూర్తి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి ఆశీస్సులు తెలిపిన ఎంపీ రవిచంద్ర



తెలంగాణ పత్రిక ప్రతినిది, ఏప్రిల్ 27, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన అర్చనను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్ కుమార్తె అయినా అర్చన హన్మకొండలోని రెసోనన్స్ జూనియర్ కాలేజిలో ఏంపీసీ చదివి ఇటీవల వెల్లడించిన ఫలితాలలో మొత్తం 1000 మార్కులకు గాను 965 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా అర్చన తన తండ్రి కిరణ్ తో పాటు ఎంపీ రవిచంద్ర,ఆయన పెద్దన్న కిషన్ లను కలిశారు,వారిద్దరు ఆమెకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపి తర్వాత చేయబోయో ఉన్నత విద్యలో ఇంకా మెరుగైన ఫలితాలు సాదించాలి అని ఆశీర్వదించారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముధోల్: 27ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



మండలంలోని కారేగాం గ్రామంలో భారత రాష్ట్ర సమితి 25 ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ముందుగా కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలను పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం కెసిఆర్ 14 సంవత్సరాలు పోరాటం చేశారన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ప్రారంభించిందన్నారు.బిఆర్ ఎస్ పార్టీ కేవలం వ్యక్తి పార్టీ కాకుండా, తెలంగాణ అంచనాలు నిధులు,నీళ్లు, నియామకాలు అనే చైతన్యం కలిగిన ప్రజా పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని పునరుజ్జీవింపజేసి, దశాబ్దాల కలను 2014లో నిజం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో పద్మల్ల గంగారెడ్డి, కాసారం శ్రీకాంత్ చారి, అనిల్, సరేష్ , కృష్ణుడు మహేందర్,సాయిలు,రాము తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో గోమాత సమ్మన్ అభ్యన్ యాత్ర

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 27 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తిలో గోమాత సమ్మన్ అభ్యన్ భాగంగా విఠలేశ్వర దేవాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు గోమాత యాత్ర ర్యాలీ నిర్వహించారు. హిందూ సంఘాల నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో హిందూ సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. గోమాతను కాపాడుకునేందుకు ప్రతి ఒక హిందూ కర్తవ్యంగా గోమాతను రాష్ట్రీయ జంతువుగా ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ , కోదండ శేఖర్ గౌడ్, టైలర్ పోచయ్య, కిచ్చు గారి గోనెయ్య, నవీన్ , హనుమాద్రి శ్రీధర్ గౌడ్, కర్రి వెంకటేశం, గుంటుకు రమేష్, రమేష్ గుప్తా మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## మై నేషన్ పెట్రోల్ ఫీలింగ్ "స్టేషన్ ప్రారంభించిన డీజి సౌమ్యమిశ్రా

-నర్సంపేట మహిళా ప్రత్యేక జైలు తనిఖీ.......
-మామ్నూర్ సెంట్రల్ జైలులో పరిపాలనా భవనం ఆవిష్కరణ.....

నర్సంపేట ఏప్రిల్ 27 తెలంగాణ పత్రిక

తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్ వరంగల్ జిల్లాలో పర్యటించి పలు ప్రారంభోత్సవాలు నిర్వహించడంతో పాటు జైళ్లలో సమగ్ర తనిఖీలు నిర్వహించారు. జైలు పరిపాలనలో సంస్కరణలు, ఖైదీల పునరావాసం, సంక్షేమంపై శాఖ కట్టుబాటును ఈ పర్యటన ప్రతిబింబించింది. మొదటగా నర్సంపేట మండలం ఖానాపూరంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 32వ "మై నేషన్" ఫిల్లింగ్ స్టేషన్ ని ప్రారంభించారు.అనంతరం విడుదలైన ఖైదీలకు ఉపాధి అవకాశాలు కల్పించి, సమాజంలో తిరిగి స్థిరపడేలా చేయడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమని వారు పేర్కొన్నారు.ఇలాంటి ప్రాజెక్టులు వ్యాపార కార్యక్రమాలు మాత్రమే కాకుండా, కొత్త జీవితానికి మార్గదర్శకాలు అవుతాయని, విశ్వాసం, గౌరవం, రెండో అవకాశాలను అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి భాగస్వామ్యంగా నిలిచిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ను ఆమె అభినందించారు. తదుపరి, డీజీ నర్సంపేట మహిళా ప్రత్యేక జైలును సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. జైలు భద్రతా ఏర్పాట్లు, ఖైదీల సంక్షేమం, ఆహార నాణ్యత, వైద్య సేవలు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.మహిళా ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, ఆరోగ్యం, సంక్షేమంపై వివరాలు తెలుసుకున్నారు. పునరావాసం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వారికి సూచించారు. ఆపై మామ్నూర్లోని సెంట్రల్ జైలు వరంగల్ను సందర్శించిన డీజీ, నూతనంగా నిర్మించిన పరిపాలనా భవనాన్ని ప్రారంభించారు.ఈ భవనం ద్వారా జైలు పరిపాలన మరింత సమర్థవంతంగా నిర్వహించబడుతుందని తెలిపారు. జైలు నిర్వహణ, భద్రత, ఆధునీకరణ, సంక్షేమ చర్యలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు.ఈ పర్యటన ద్వారా తెలంగాణ జైళ్ల శాఖ భద్రతతో పాటు సంస్కరణలు, పునరావాసానికి ప్రాధాన్యతనిస్తూ జైళ్లను మార్పుకు కేంద్రాలుగా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతోందని స్పష్టమైంది. ఈ కార్యక్రమాల్లో ఎం. సంపత్, డీఐజీ (వరంగల్ రేంజ్), ఎస్. అంకిత్ కుమార్, ఐపీఎస్, డీసీపీ వరంగల్, టి. కళాసాగర్, సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు వరంగల్ (మామ్నూర్), పి. వెంకటేశ్వర స్వామి, డీఎస్జేఓ వరంగల్, వై. శరత్, డివిజనల్ రిటైల్ సేల్స్ హెడ్, వరంగల్ తదితర అధికారులు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





## గంభీరావుపేటలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం







గంభీరావుపేటతెలంగాణ పత్రిక ఏప్రిల్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేశారు అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ జెండాను ఆవిష్కరణ చేశారు మొదటగా తెలంగాణ తల్లికి పూలమాల అలంకరణ చేసి అమరవీరులకు నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేస్తూ కరువు నీటి సాగునీటి నిరుద్యోగ సమస్యలతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం 14 ఏళ్ళు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు పార్లమెంట్ సాక్షిగా ఆమరణ నిరాహార దీక్షలు అన్ని పార్టీల మద్దతు కూడగట్టి తెలంగాణ కలను సహకారం చేశారని తెలిపారు పరిపాలనలో సాగునీరు తాగునీరు వ్యవసాయం విద్య ఉపాధి రంగాలలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని కెసిఆర్ గొప్ప మహానీయుడు అని కొనియాడుతూ గత స్మృతులను గుర్తు చేసుకుంటూ సంబరాలు నిర్వహించారు ఈ సంబరాలు మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపాగారి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గాంధ్యడపు రాజు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి యాదవ్, వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్, రెడ్డిమల్ల రాజనర్సు, పిట్ల శ్రీమతి, ఎగదండి స్వామి, గ్యార దేవరాజ్, ఎగదండి అర్జున్, బట్టు శంకర్, ఇరవేణి శ్రావణి, టిఆర్ఎస్ నాయకులు గోగు లింగం యాదవ్, నాగారపు దేవేందర్, సింగారపు నాగరాజు గౌడ్, పాపగారి శ్రీనివాస్ గౌడ్, గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి, పిట్ల బాబు, వహీద్, ఇరవేణి సంజీవ్, కల్వకుంట్ల బాలకిషన్ రావు, బరుకుటం తిరపతి, బార ధనరాజ్, శనిగరపు ఆనందం, మీను, భోగన్నగారి రాజనర్సు కుతుబ్, చిట్టెంపల్లి రాజు, ఇరిగి సందీప్, ముస్తఫా, చిట్టెంపెల్లి బిక్షపతి, బండరాజు, పిట్ల శ్రీధర్, కొత్తపెల్లి శ్రీనివాస్, కమ్మరి సత్తవ్వ, దోసల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో ప్రారంభం

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-పిల్లలకు ఆటల పోటీల పరికరాల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్27, తెలంగాణ పత్రిక



పిల్లలు చదువు.. ఆటల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 కార్యాచరణలో భాగంగా బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఆటల పరికరాలు, వాలీ బాల్ లు పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థుల నృత్యం ఆలోచింపజేసింది. అంగన్వాడీ కేంద్రానికి పిల్లల ఎందరు వస్తున్నారు? రోజు పోషకాహారం ఇస్తున్నారా కలెక్టర్ ఆరా తీశారు? షి టీమ్ నంబర్ 87126 56425, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ మానస్ 14416 హెల్ప్ లైన్ పై వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు.పిల్లల భద్రత.. అభివృద్ధి బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లదని పేర్కొన్నారు. పిల్లలు నిర్భయంగా మాట్లాడాలని తెలిపారు. తమకు నచ్చిన ఆటలు ఆడాలని, కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. వేసవి సెలవుల్లో ఇంట్లో తల్లికి సహాయం చేయాలని, తండ్రి వృత్తిని పరిశీలిస్తూ.. సహాయం చేయాలని వివరించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. ఎక్కువ శాతం హెల్మెట్ లేకుండా వెళుతుండడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. తమ ఇంట్లో ద్విచక్ర వాహనం ఉన్న వారు హెల్మెట్ ధరించి బయటికి వెళ్లేలా.. కుటుంబ సభ్యులు సూచించాలని తెలిపారు. తమ, కుటుంబ రక్షణ కోసం హెల్మెట్ తీసుకోవాలని సూచించారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు, ఆట పరికరాలు పంపిణీ చేశామని వెల్లడించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనాలు ద్వారా పిల్లలను హాస్పిటల్ తీసుకువెళ్తారని వివరించారు. పిల్లలను దత్తత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేసుకోవాలని, పూర్తి వివరాలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, దీంతో తాము అనుకున్న లక్ష్యం సులువుగా చేరుకుంటారని పేర్కొన్నారు. డ్రగ్స్ కు బానిస అయితే శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టపోతారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,జిల్లా వైద్యాధికారి రజిత, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సాగర్, సీడీపీఓ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలి

-వేసవి జాగ్రత్త లు తీసుకోండి
-కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి
-ఇప్పటి వరకు 880. మంది రైతుల నుండి 4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు
-38 మంది రైతులకు -42 లక్షల రూపాయలు ఎకౌంట్లో జమ
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 ఏప్రిల్





జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లైఅధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరగాలని ఇప్పటి వరకు 880 మంది రైతుల నుండి 4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని 38 మంది రైతులకు 42 లక్షల రూపాయలు ఎకౌంట్లో జమ చేసమన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు మూడు దశల్లో టోకెన్ పద్దతి ని పెట్టడం జరిగిందని దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయం లో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు. అలాగే కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, తాసిల్దార్ సింధు రేణుక ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమడూరులో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



దేవరుప్పుల, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)

మండలంలోని చిన్నమడూరు గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం సంతోష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలనను ప్రజల ముందుకు తీసుకువచ్చి, ఆ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-225 అర్జీల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 225 అర్జీలు రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు. చేనేత జౌళి శాఖ, సీ సెక్షన్ సూపరింటెండెంట్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఈఈ పీఆర్, జిల్లా ఎక్సైజ్ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ, ఈడీఎం, నీటి పారుదల శాఖ, ఎంపీడీఓ ఇల్లంతకుంట, తహసీల్దార్ ఆఫీస్ గంభీరావుపేట, తహసీల్దార్ ఆఫీస్ వీర్నపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ సెక్షన్ సూపరింటెండెంట్, డీఆర్డీఓ, ఎంపీడీఓ చందుర్తి, ఎంపీడీఓ వేములవాడ రూరల్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, తహసీల్దార్ ఆఫీస్ బోయినపల్లి, ఎస్పీ కార్యాలయం,తహసీల్దార్ ఆఫీస్ ఎల్లారెడ్డిపేటకు 2 చొప్పున, తహసీల్దార్ ఆఫీస్ చందుర్తి, రుద్రంగి, సిరిసిల్ల, ఎస్డీసీకి 3 చొప్పున, ఎంపీడీఓ తంగళ్లపల్లి, తహసీల్దార్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్దార్ ఆఫీస్ వేములవాడకు 4, జిల్లా సంక్షేమ శాఖ, సెస్ ఎండీ, ఎంపీడీఓ గంభీరావుపేట, కోనరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేటకు5, తహసీల్దార్ ఆఫీస్ ఇల్లంతకుంటకు 6, తహసీల్దార్ ఆఫీస్ వేములవాడ రూరల్, విద్యా శాఖ, ఉపాధి కల్పన శాఖకు 7 చొప్పున, ఎంపీడీఓ వేములవాడ కు 8, గృహ నిర్మాణ శాఖ, తహసీల్దార్ ఆఫీస్ కోనరావుపేటకు 9, ఆర్డీఓ వేములవాడ, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం 10, తహసీల్దార్ ఆఫీస్ తంగళ్లపల్లికి 12, ఆర్డీఓ సిరిసిల్లకు 19, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల 35కు చొప్పున రాగా, సంబంధిత అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రిన్సిపల్ విజయలక్ష్మి..




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల గంభీరావుపేటలో 2026-27 అడ్మిషన్ల కోసం దోస్త్ పోస్టర్ ను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యాపకులు విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు కళాశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నత విద్య అవకాశాలు పొందిన వారివి కూడా పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2026-27 దోస్త్ ప్రక్రియ ప్రారంభమైందని అన్ని వసతులున్న తమ కళాశాలకు మొదటి ప్రయారిటీని ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు.తమ కళాశాలలో ఎన్ఎస్ఎస్,ప్రోగ్రామ్స్, టీఎస్ కే,ద్వారా జాబ్ మేళాలు, కార్యక్రమాలు,అన్నీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి కోచింగ్, అన్ని డిపార్ట్మెంట్ల అందించే సర్టిఫికెట్ కోర్సెస్,అదునాథమైన ల్యాబ్స్, లైబ్రరీ, అజిమ్ ప్రేమ్జీ వంటి సంస్థల ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పలు కోర్సులు అంతేకాకుండా అత్యున్నత అర్హతలు ఉన్న అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాబ్ మేళాలు నిర్వహించి కనీసం 30 నుండి 50 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవుతున్నారని తెలిపారు ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండో ర్యాంకు సాధించిన విద్యార్థులకు క్యాష్ ప్రైస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, డాక్టర్ జె శ్రవణ్ కుమార్, పాక ధర్మపురి, డాక్టర్ అడివిష్ణు, వి. వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య ,శ్రీనివాస్,సుచరణ్, మహేష్ భార్గవి దీపిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో దత్తత సహాయ కేంద్రం ప్రారంభం

కామారెడ్డి,ఏప్రిల్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, సోమవారం కామారెడ్డి జిల్లాఅదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు వారి చేతుల మీదుగా దత్తత సహాయ కేంద్రం ప్రారంభించబడింది.దత్తత ప్రక్రియలు, చట్టపరమైన నిబంధనలు, అవసరమైన పత్రాలు మరియు కౌన్సెలింగ్‌పై పౌరులకు మార్గదర్శకత్వం అందించడం ఈ సహాయ కేంద్రం ఉద్దేశం. దత్తత కోరుకునే తల్లిదండ్రులు, కుటుంబాలకు ఇది ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి , జిల్లా బాలల పరిరక్షణ అధికారి , శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల పాలన కార్యక్రమంలో బాలల సంక్షేమ సేవలను బలోపేతం చేయడానికి, దత్తత సేవల్లో పారదర్శకత తీసుకురావడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.



## వీణవంక పెట్రోల్ బంకులలో రాత్రికి రాత్రే నో స్టాక్ బోర్డులు..

-అయోమయంలో వాహనదారులు...

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 27 ( తెలంగాణ పత్రిక).




వీణవంక మండల కేంద్రంలోని హెచ్పి, ఐ ఓ సి పెట్రోల్ బంకులలో ఆదివారం రాత్రికి రాత్రే నో స్టాక్ బోర్డులతో దర్శనమియగా, వాహనదారులు కంగుతిన్నారు. పెట్రోల్, డిజిల్ లేకపోవడం వల్ల సామాన్య జనజీవనం పాక్షికంగా స్తంభించగా, వ్యవసాయదారులు ట్రాక్టర్లు, ఉద్యోగులు ప్రయాణానికి టూవీలర్లలో, కార్లలో పెట్రోల్, డీజిల్ లేకపోవడం వల్ల తమ వాహనాలను పక్కన పెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కానీ, ఒకేసారి రెండు బంకులు నో స్టాక్ బోర్డు పెట్టడంపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. కావాలనే పెట్రోల్ బంకు యజమానులు కృత్రిమ కొరత సృష్టించలనే ఉద్దేశంతో నో స్టాక్ బోర్డులు రాత్రికి రాత్రికే పెట్టారని కొందరు వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత యజమానులను వివరణ కోరగా.. మేము సేల్స్ ఆఫీసర్ కు ఇండెక్స్ పంపడం జరిగిందని, వారు పంపినప్పుడే మాకు పెట్రోల్,డీజిల్ వస్తుందనిచెప్పుకొస్తున్నారు.పెట్రోల్, డీజిల్ కొరకు పక్క మండల కు వెళ్లి తెచ్చుకోవడం జరుగుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

# స్వయం ఉపాధి పొందుతూ.. ఆర్థికంగా ఎదగాలి





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఆరుగురు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక

జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అందజేసిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని.. ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టెక్స్టైల్ పార్కులో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ అప్పుడు పరిశీలించారు. కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఎన్ని రోజులుగా శిక్షణ పొందుతున్నారు? శిక్షణలో ఏ ఏ మెలుకువలు అందిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. వారిలో నిరుపేదలకు కుట్టు మిషన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన రామిడి లక్ష్మి, బత్తిని అశ్విని, పోతూరి లావణ్య, దొరగళ్ల ప్రేమలత, పోతూరి నిర్మల, మంద సుమలతకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కుట్టు మిషన్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఇటీవల చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అందించిన శిక్షణలో మెలకువలు వినియోగిస్తూ.. యూనిఫాంలు, ఇతర డ్రెస్సులు, ఆధునిక డిజైన్లతో డ్రెస్సులు కుట్టాలని పేర్కొన్నారు. ఆర్థికంగా రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి లో బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు



వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 27 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తిలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు జగ్గా అశోక్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది త్యాగాలతో సిద్ధించిన తెలంగాణను కేసీఆర్ పాలనలో నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చి దిద్దిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని ఆయన అన్నారు ఎన్నో సంక్షేమ పథకాలతో దేశంలోని నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ హయాంలో పురుడుపోసుకుంది. పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు సాధించిన విజయాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ వెల్దుర్తి మండల పార్టీ ఉపాధ్యక్షుడు శాకారం శ్రీనివాస్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి రమేష్ గుప్తా శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా స్వీయ గణనను పూర్తి చేయాలి

**-తాహసిల్దార్ మారుతి రెడ్డి**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27

స్వీయ గణన (26.04.2026 నుండి 10.05.2026)లో భాగంగా ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ తోపాటు మండల సమాఖ్య వి.ఓ లు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వీయ గణనను మొబైల్ యాప్ ద్వారా పూర్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో ఛార్జ్ ఆఫీసర్ తహశీల్దార్ మారుతి రెడ్డి అదనపు ఛార్జ్ ఆఫీసర్ ఎంపిడిఓ అనుమల్ల రాజేందర్ పాల్గొన్నారు..

# నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా కలెక్టర్




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక

నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీఓ కు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీపీఆర్ఓ ఏడుకొండలు, సీపీఓ శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు దండి సంతోష్ కుమార్, సయ్యద్ లాయక్ పాషా, హింగే శ్రీనివాస్, టీవీ నారాయణ, సయ్యద్ ఆసిఫ్ అలీ సదత్, దాసరి దేవేందర్, కాంబోజు ముత్తయ్య, ఏదుల తిరుపతి, మ్యాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన నాణ్యమైన సేవలందించేందుకు డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలు అందుబాటులో : ఎస్ఈ వెల్లడి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక

రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను అందుబాటులో ఉంచినట్లు రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి. వేణుమాధవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో డిపార్ట్మెంట్ వాహనాలు 7 ఏర్పాటు చేశామని ,ఇందులో ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని తద్వారా ప్రతి వాహనంను మానిటర్ చేస్తూ త్వరిత గతిన రైతులకు అసౌకర్యం కలగకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి డివిజన్ , సబ్ డివిజన్ పరిధిలో డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలు అందుబాటులో ఉంచామని ట్రాన్స్ఫార్మర్ ఒక వేళా కాలిపోయిన వెంటనే సంబంధిత అధికారికి తెలియజేస్తే డిపార్టుమెంట్ వాహనం ద్వారానే తరలింపు 100% చేపడుతున్నామని వివరించారు . వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అత్యంత ప్రాధాన్యమని, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వెంటనే సేవలు అందించేందుకు ఈ ప్రత్యేక డిపార్ట్మెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్న సందర్భాల్లో ఆలస్యం లేకుండా వెంటనే మరమ్మత్తులు చేయడం లేదా ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చడం కోసం ఈ వాహనాలు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్ సమయంలో రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు ఇది ఎంతోగానో ఉపయోగకరమని వివరించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ సమస్య తలెత్తిన వెంటనే ఈ వాహనాల ద్వారా స్పందించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీనివల్ల రైతులకు సమయానికి అందచేస్తున్నామని తద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.రైతులు విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైన వెంటనే సమీప విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ , విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు. ఎటువంటి ట్రాన్స్ఫార్మర్ సమస్యలు తలెత్తిన వెంటనే 1912 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తారని తెలిపారు . రైతులకు మెరుగైన సేవలు అందించడం ఎన్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేసి రైతులఆదరణ చూరగొనాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ పిలుపునిచ్చారు.





# స్వీయ గణనలో ప్రజలందరు అధికంగా పాల్గోనాలి

**-మే 11 నుంచి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్**
**-33 ప్రశ్నలతో గృహ వివరాల సేకరణ**
**-ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఆన్ లైన్ ద్వారా స్వీయ గణనకు అవకాశం**
**-రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం**
**-విద్యా నాణ్యత పెంపులో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రగామి**
**-సెన్సస్-2027, యాసంగి ధాన్యం కొనుగోలు, విద్యా రంగ సంస్కరణలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

-పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 26 ( తెలంగాణ పత్రిక ) స్వీయ గణనలో ప్రజలు అధికంగా పాల్గోనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం నిర్వహించి సెన్సస్-2027, యాసంగి ధాన్యం కొనుగోలు, విద్యా రంగ సంస్కరణలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సెన్సస్ నిర్వహించబడుతోందని, కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికి ఇప్పుడు 16వ జన గణన చేపడుతున్నామని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సస్ చట్టబద్ధంగా నిర్వహించబడే ప్రక్రియ అని, ఇందులో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను ఇవ్వాలని, ఎవరూ సమాచారం దాచకూడదని స్పష్టం చేశారు. జనగణన రెండు దశల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ చేపట్టి ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు సేకరిస్తామని చెప్పారు. ఇందులో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్, ఫోన్, ఇంటర్నెట్, తరచుగా వినియోగించే ఆహార ధాన్యాలు వంటి అంశాలు నమోదు చేస్తారని మొత్తం 33 ప్రశ్నల ద్వారా గృహ వివరాలు సేకరించి డిజిటల్‌గా భద్రపరుస్తామని పేర్కొన్నారు.రెండో దశగా 2027 ఫిబ్రవరి-మార్చి నెలల్లో జనాభా గణన నిర్వహిస్తామని తెలిపారు. జనగణన మొత్తం డిజిటల్ విధానంలో నిర్వహించ బడుతుందని స్పష్టం చేశారు.జిల్లాలో మొత్తం 1548 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించగా, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, సుమారు 800 మంది జనాభా ఉంటుందని తెలిపారు.ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన కు అవకాశం కల్పించామని తెలిపారు. se.census.gov.in వెబ్‌సైట్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేస్తే సరిపోతుందని చెప్పారు.నమోదు అనంతరం రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు 11 అంకెల ప్రత్యేక నంబర్ వస్తుందని, ఆ నంబర్‌ను ఎన్యుమరేటర్‌కు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ఏవైనా పొరపాట్లు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సరిచేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. 11 అంకెల నంబర్ ఇవ్వే సమయంలోనే తప్పులు సరిచేయాలని సూచించారు.మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్‌కు ౘ= కోడ్ ఉన్న ఐడీ కార్డు ఉంటుందని చెప్పారు. స్వీయ గణన ప్రక్రియను ప్రజలకు స్పష్టంగా వివరించామని తెలిపారు. డిజిటల్ విధానం వల్ల వేగంగా, ఖచ్చితంగా గణన పూర్తవుతుందని, డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. యాసంగి 2025-26 సీజన్‌కు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 345 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయడంతో ఇకపై మాన్యువల్ ట్రక్ షీట్ ఉండదని స్పష్టం చేశారు.రాబోయే రెండు రోజుల్లో కొనుగోలు వేగం పెరుగుతుందని, రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. గతంలో ఒక రోజులో 19 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. వేసవి తీవ్రత కారణంగా హమాలీల లోడింగ్ సమస్యలు ఉన్నప్పటికీ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ధాన్యాన్ని 112 రైస్ మిల్లులకు కేటాయించినట్లు తెలిపారు. సీఎంఆర్ బియ్యం డెలివరీలో 2024-25 ఖరీఫ్ 100 శాతం, రబీ 93 శాతం, 2025-26 ఖరీఫ్ 36 శాతం పూర్తయ్యిందని తెలిపారు. సీఎంఆర్ డెలివరీలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్ సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.విద్య, ఆరోగ్య రంగాలకు జిల్లా పరిపాలన అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు విద్యా నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. జిల్లాలోని 340 ప్రాథమిక పాఠశాలలకు రిసోర్స్ పర్సన్లు పంపి బోధనలో మెరుగుదల కోసం సూచనలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఓరల్ రీడింగ్, రీడింగ్ కంప్రహెన్షన్, గణిత సామర్థ్యాలు వంటి పారామీటర్లలో గణనీయమైన పురోగతి సాధించామని చెప్పారు.ఈ పురోగతిని గుర్తించి ఎస్ సీ ఈ ఆర్ టీ పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో టాప్ పెర్ఫార్మర్‌గా గుర్తించి కేస్ స్టడీకి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో సీనియర్ ఉపాధ్యాయులతో ప్యానెల్ ఏర్పాటు చేసి ప్రతి తరగతిని పరిశీలించి ఉపాధ్యాయులకు వ్యక్తిగతంగా సూచనలు ఇస్తున్నామని చెప్పారు. ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు అందే విద్యా నాణ్యతపై నిరంతరం దృష్టి కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్,ఈడిఎం కవిత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ ఇవ్వాలి

**-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 27( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ లు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ లు అందించా లని, మండలాల్లో ఉన్న జర్నలిస్టులకు ఎస్ ఎస్ సి అర్హతతో లేదా సీనియార్టీతో అక్రిడేషన్ అందిం చాలని అన్నారు. చిన్న పత్రికలకు పబ్లికేషన్స్ సెంటర్ల లో మాత్రమే కాకుండా ఎంప్యానల్ ఉన్న చిన్నపత్రికలకు జిల్లా స్థాయిలో జీవో ప్రకారం రెండు కార్డులు అందించాలన్నారు. మండలాల్లో ఎలాంటి వెరిఫికేషన్ లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ ఫణి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు మారం తిరుపతి రెడ్డి, బోయిని వినోద్, షాబీర్ భాష,సహాయ కార్యవర్గ సభ్యులు పిట్టల పరమేష్, జి సాగర్, నూక రామదాసు, గోపికృష్ణ, సుమన్, సంతోష్, రవి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# తల సేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రక్తదాతలు ముందుకు రావాలి

-సకాలంలో రక్తం దొరకంగా ఇబ్బందుల్లో తల సేనియా వ్యాధి చిన్నారులు
-చిన్నారులకు ప్రతి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం
-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ,ఏప్రిల్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తల సేమియా వ్యాధితో బాధపడుతున్న రెండు సంవత్సరాల వయసు కలిగిన చిన్నారి వేదంశ్ (2) ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో నిజామాబాద్ బ్లడ్ బ్యాంక్,తల సేమియా సొసైటీ నిర్వాహకులు బట్టు బరద్వాజ్ సహకారంతో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని,తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల తల్లిదండ్రులు రక్త కొరతతో ఇబ్బంది పడవద్దని వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడం కోసం ఎల్లవేళలా కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),రెడ్ క్రాస్ సొసైటీ సిద్ధంగా ఉందని తెలియజేశారు.చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాతలు రక్తదానానికి ముందుకు రావాలని వేసవికాలం కావడంతో రక్త కొరత వలన బ్లడ్ బ్యాంకుల్లో నిలువలు తగ్గిపోయాయని అన్నారు.తల సేమియా బాధిత చిన్నారుల తల్లిదండ్రులు తమను సంప్రదించినట్లయితే వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలియజేశారు.సకాలంలో రక్తాన్ని అందజేసిన నిర్వాహకులు బట్టు భరద్వాజ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం

-చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తాం
-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 ఏప్రిల్

ప్రజా సమస్యల పరిష్కారమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారికి నేరుగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు తీసుకునేలా సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని ప్రజలను కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.




# ఇలాంటి పొరపాట్లు జరగకుండా జన గణన నిర్వహించాలి





-దేవరుప్పుల మండల తహసీల్దార్ అష్ఫాక్ అహ్మద్

దేవరుప్పుల ఏప్రిల్ 27 (తెలంగాణ పత్రిక):

జనగణనలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని దేవరుప్పుల మండల తహసీల్దార్, చార్జ్ ఆఫీసర్ అష్ఫాక్ అహ్మద్ సూచించారు. భారతదేశ జనగణన సేకరణ 2027లో భాగంగా మొదటి విడుత మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించబోయే గృహాల గణన కార్యక్రమానికి సంబంధించి నియమితులైన దేవరుప్పుల మండల ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు మొదటి విడత శిక్షణ స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరుగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మూడు రోజుల శిక్షణను వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఇంటిని డిజిటల్ విధానంలో జనగణన యాప్లో నమోదు చేస్తూ కుటుంబ యజమానులతో స్నేహపూర్వకంగా, మర్యాదగా మాట్లాడుతూ ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కళావతి, ఫీల్డ్ ట్రైనర్లు గోలి తిరుపతి రెడ్డి, పాలడుగు రాజేందర్ లు, ఏ ఎస్ ఓ మనోజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లలను సృజనాత్మకత వైపు మళ్లించండి





-పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగల్చవద్దు
-పిల్లలను ఒంటరిగా ఈతకు పంపొద్దు
-మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు
-ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 27:(తెలంగాణ పత్రిక)

వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లే విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తత పాటించాలని ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్న పేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రక్షాళన లో భాగంగా చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశముందని హెచ్చరించారు. నీటి లోతు తెలియకపోవడం, జారి పడటం వంటి కారణాలతో చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు తరచుగా వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నారు.కంటికిరెప్పలా కాపాడుకోవాల్సిన పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు ఈత నేర్పించాలని అనుకుంటే తప్పనిసరిగా తల్లిదండ్రులు, పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రమాదం జరిగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, పిల్లల సరదా తల్లిదండ్రులకు జీవితాంతం మిగిలే విషాదంగా మారకూడదన్నారు .అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకున్న ఘటనలను గుర్తు చేస్తూ, అటువంటి చర్యలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులను హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లు తేలితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వేసవి కాలంలో పిల్లలు ఎక్కువ సమయం ఖాళీగా ఉండే పరిస్థితుల్లో, వారిని ఇంట్లోనే ఉంచి చదువు, క్రీడలు లేదా ఇతర సృజనాత్మక కార్యకలాపాల వైపు దారి చూపాలని సూచించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ సమిష్టిగా బాధ్యత వహించాలని కోరారు.ఈ సందర్భంగా పిల్లలకు క్యారం బోర్డు, వాలీబాల్ కిట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సద్దాం, మాజీ ఉపసర్పంచ్ ఖలీం, నాయకులు సంగమేష్, శివయ్య, కిష్టయ్య, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

# శివ్వాయిపల్లిలో మహిళల భద్రతపై అవగాహన



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 27 ఏప్రిల్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీపీ ఆదేశాల మేరకు మెదక్ భరోసా సెంటర్ బృందం శివ్వాయిపల్లి గ్రామంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు లింగ వివక్షత, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, స్త్రీ వివక్ష, లింగ పక్షపాతం, పితృస్వామ్య వ్యవస్థ వంటి అంశాలపై వివరించారు. మహిళలు, బాలికల హక్కులు, భద్రత, సమానత్వం, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను అరికట్టడం, మహిళలకు గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు, అన్యాయం జరిగినప్పుడు వెంటనే పోలీసులను లేదా భరోసా సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, యువత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 30న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

-జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ కె.శ్రీధర్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -27 ( తెలంగాణ పత్రిక )



ఏప్రిల్ 30న గురువారం రోజున ఉదయం 11 గంటలకు జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి, నంది మేడారం సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రీషియన్ జిల్లా ఆస్పత్రి పెద్దపల్లి నందు, సామాజిక ఆసుపత్రి నంది మేడారం) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏప్రిల్ 30న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999,9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

-రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




కామారెడ్డి, ఏప్రిల్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్, హౌసింగ్ పథకాల పురోగతి పై హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. సమావేశంలో పథకాల అమలు వేగవంతం చేయడం, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూములు,పథకాలు సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , సంబంధిత ఎమ్మెల్యేలు, హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్‌డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టీయూడబ్ల్యూజే అధ్యక్షులు అబ్దుల్ రహీం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 27

పచ్చని చెట్టు 100 మందికి నీడనిచ్చే చెట్టు, మనిషికి, కి కాకుండా పక్షులకు కూడా నీడ నిచ్చే పచ్చని చెట్టు ఆ చెట్టుకు నిప్పంటిస్తే, చూస్తూ ఉండలేమంటూ, మానవత్వం చాటుకున్న టియుడబ్ల్యూజే అధ్యక్షులు అబ్దుల్ రహీం మండల కేంద్రం లోని తాళ్ల ఎల్లమ్మ టెంపుల్ వద్ద ఉన్నటువంటి మర్రిచెట్టు కు కొందరు దుండగులు నిప్పు పెట్టారు, అటువైపు వెళ్తున్న రహీం మానవత్వంతో, ఆ మంటలను నీరు పోసి ఆర్పారు, ఇటీవల జరుగుతున్నటువంటి సంఘటనలు చూస్తుంటే, ఏం జరిగినా మాకేం అవసరంలే అని పోతున్న మనుషుల మధ్య, ఒక చెట్టును మంటలో నుండి కాపాడడం నిప్పును ఆర్పడంతో మానవాళిత దృక్పథం చాటుకున్న అబ్దుల్ రహీం కి వన్య రక్షకులు కృతజ్ఞతలు తెలుపగా స్థానికులు అభినందిస్తున్నారు.

## శ్రీ సీతారామాంజనేయ దేవాలయంలో ప్రారంభమైన ప్రతిష్టాపన ఉత్సవాలు

-మల్లారెడ్డిపల్లిలో జాతర వలే కదిలిన భక్తులు..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 27( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టాపన ఉత్సవాలు ఆదివారం ఉత్సవ విగ్రహాల ఊరేగింపుతో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని మహిళలు మంగళహారతులతో, నిండు బిందెలతో సంతోష సంబరాలతో జాతర వలే కదిలారు.సోమవారం ఉదయం గణపతి పూజ, హోమం, పుణ్య వాచనం, ఋత్విక్వరణం, పూజ యగ్నశాల ప్రవేశం, అగ్నిసాపన, జలాధివాసం, హోమాది పూజా కార్యక్రమాలు వేద బ్రాహ్మణుల కనుసన్నలలో, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి స్వీయ పర్యవేక్షణలో, గ్రామస్తుల సహకారంతో ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిష్టాపన ఉత్సవాలకు యుఫ్ టి వి సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి 50 వేల రూపాయల ఆర్థిక విరాళాన్ని తన అనుచరులతో సోమవారం అందజేశారు. మంగళవారం ప్రతిష్టాపన విగ్రహాలకు అభిషేక ఉత్సవాలు, ప్రత్యేక పూజలు, బుధవారం ఉదయం యంత్ర ప్రతిష్టాపన, నూతన దేవత విగ్రహమూర్తుల ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా జరగనుంది. ఈ ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, శ్రీ రామాంజనేయ స్వామి తీర్థప్రసాదాలు, స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని,మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కూలీ అగ్రిమెంట్ వరకు పవర్లూమ్ కార్మికుల సమ్మె కొనసాగింపు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, తెలంగాణ పత్రిక



పవర్లూమ్ కార్మికుల కూలీపై చర్చలు జరిగినప్పటికీ అగ్రిమెంట్ జరగలేదని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ము శం రమేష్ తెలిపారు. వార్పింగ్, వై పని కార్మికుల కూలీలపై కూడా చర్చలు జరగలేదని ఆయన పేర్కొన్నారు. అందరి కూలీ అగ్రిమెంట్ జరిగే వరకు సమ్మె కొనసాగుతుందని, వెంటనే కూలీ అగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు.సోమవారం రోజున పాలిస్టర్ పవర్లూమ్ వార్పింగ్, వై పని కార్మికుల సమ్మె సందర్భంగా సిఐటియు కార్యాలయం వద్ద సమ్మె శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ము శం రమేష్ మాట్లాడుతూ, కార్మికులకు కూలీ పెంపు కోసం ఎన్నో రోజులుగా యజమానులను కోరుతున్నప్పటికీ వారు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు.కార్మిక సమస్యలను కలెక్టర్, లేబర్ కమిషనర్ మరియు చేనేత, జౌళి శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం రోజున యజమానులు చర్చలకు పిలిచారని తెలిపారు. చర్చల సందర్భంగా కేవలం పవర్లూమ్ కార్మికుల కూలీపై మాత్రమే చర్చించారని, వార్పింగ్ మరియు వై పని కార్మికుల సమస్యలను వాయిదా వేశారని విమర్శించారు.సుదీర్ఘ చర్చల అనంతరం 10 పీకులకు 28 పైసల కూలి ఇవ్వడానికి యజమానులు ఒప్పుకున్నప్పటికీ, అగ్రిమెంట్ చేయలేదని, కూలీ అమలు ఎప్పటి నుండి అనేది స్పష్టం చేయలేదని తెలిపారు. కూలీ అగ్రిమెంట్ జరగనందున సమ్మె కొనసాగుతుందని, కార్మికులందరూ అగ్రిమెంట్ జరిగే వరకు పనులకు వెళ్లవద్దని పిలుపునిచ్చారు.అగ్రిమెంట్ లేకుండా పనికి వెళితే పెంచిన కూలీ అమలు కాదని, అందువల్ల కార్మికులు సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. యజమానులు ఆలస్యం చేయకుండా వార్పింగ్, వై పని కూలీల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ, వార్పింగ్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం, వై పని యూనియన్ అధ్యక్షులు కుమ్మరికుంట కిషన్, పవర్లూమ్ యూనియన్ నాయకులు కుడిక్యాల కనుకయ్య, ఉడుత రవి, ఎలిగేటి శ్రీను, సబ్బని చంద్రకాంత్, బాస శ్రీధర్, గడ్డం రాజశేఖర్, బేజిగం సురేష్, సర్గం శేఖర్, గోవిందు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన భవంతి ఆవరణలో సరైన పార్కింగ్ లేక ఇబ్బంది

కామారెడ్డి, ఏప్రిల్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి కలెక్టరేట్ లో వాహనాలకు రక్షణ లేకుండా పోతోంది. రూ.కోట్లు ఖర్చుచేసి నిర్మించిన భవంతిలో పార్కింగ్ ప్రణాళిక లేకపోవడంతో వాహనాలు ఎండకు ఎండ వానకు తడుస్తున్నాయి. సరైన పార్కింగ్ సౌకర్యం లేక సరైన పార్కింగ్ లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఎండాకాలం.. పైగా రోజు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కలెక్టరేట్కు వచ్చే ఉద్యోగులు, సాధారణ ప్రజల వాహనాల పార్కింగ్కు అనువైన స్థలం ఉన్నా రక్షణ లేకుండా పోతుంది. ఐదు నిమిషాలు కూడా ఎండలో నిలబడలేని పరిస్థితుల్లో ఓపెన్ పార్కింగ్ స్థలంలో వాహనాలను నిలపాలంటే భయపడుతున్నారు. ద్విచక్రవాహనాలు అక్కడక్కడా చెట్లకింద పార్కింగ్ చేస్తున్నా కార్ల పార్కింగ్ సమస్యగా మారింది. ఎండలోనే కార్లను పార్కింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొంది. సోమవారం కలెక్టర్ కార్యాలయం పార్కింగ్ లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దాంతో కలెక్టరేట్కు వచ్చిన ప్రజలు, ఉద్యోగులు కాసేపు ఏం జరుగుతుందో అర్థం కాక ఆందోళనకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందించగా ఫైర్ ఇంజన్తో సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. సకాలంలో స్పందించకపోయి ఉంటే పెనుప్రమాదం సంభవించేదని ప్రజలు చెబుతున్నారు.. మంటలు దట్టంగా వ్యాపించి ఉంటే పక్కనే ఉన్న కార్లు మంటల్లో కాలిపోయేవి. అప్రమత్తమైన కలెక్టరేట్ సిబ్బంది ఉద్యోగులకు చెప్పడంతో కార్లను అక్కడినుంచి తీసివేశారు.

## కామారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా కల్తీకల్లు అమ్మకాలు

-పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

కామారెడ్డి ,ఏప్రిల్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు విచ్చలవిడిగా తయారై అమ్మకాలు కొనసాగు తున్నాయి. జిల్లాలోని బిక్కనూరు మండలం దోమకొండ మాచారెడ్డి లింగంపేట్ ఎల్లారెడ్డి తాడ్వాయి రాజంపేట బిబిపేట్ కామారెడ్డి సదాశివ నగర్ గాంధారి బాన్సువాడ జుక్కల్ మండలాల్లో గ్రామాల్లో విచ్చలవిడిగా కల్తీ కళ్ళు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. లైసెన్సులు ఉన్న వాటికంటే 4-5 దొంగ చాటుగా కళ్ళు షాపులు నిర్వహిస్తూ అమ్మకాలు కొనసాగిస్తున్నారు కల్తీ కళ్ళు పై లైసెన్స్ లేని కళ్ళు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఎక్సైజ్ అధికారులు మామూళ్లకే పరిమితం అవుతున్నారని గ్రామాల్లోని యువకులు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు మద్యం విక్రయాలు కొనసాగుతున్న ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవని యువకులు ఆరోపిస్తున్నారు.ముఖ్య విషయాలు అధికారికంగా "అన్నీ సవ్యమే" అని నివేదికలు వస్తుండగా, వాస్తవ పరిస్థితి దీనికి పూర్తి భిన్నంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కామారెడ్డిలో కల్తీ కల్లు కలకలం: ఆర్టీఐ సమాధానాలు, క్షేత్రస్థాయి వాస్తవాల మధ్య వైరుధ్యం కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు వ్యవహారం మరోసారి తీవ్ర చర్చనీయాంశమైంది. సమాచార హక్కు చట్టం కింద "కల్తీ కల్లు కేసులు లేవు" అని అధికారిక సమాధానాలు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ తయారీ, విక్రయాలు విస్తృతంగా జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికంగా కల్లు వ్యాపారం చేస్తున్న ఒక వ్యక్తి ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా, అమలు స్థాయిలో ఎటువంటి మార్పు కనిపించలేదని సమాచారం. సారాంశం కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు వ్యవహారం మరోసారి తీవ్ర చర్చనీయాంశమైంది. సమాచార హక్కు చట్టంకింద "కల్తీ కల్లు కేసులు లేవు" అని అధికారిక సమాధానాలు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ తయారీ, విక్రయాలు విస్తృతంగా జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విరుద్ధ పరిస్థితులు అధికార యంత్రాంగం పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు వ్యవహారం మరోసారి తీవ్ర చర్చనీయాంశమైంది. సమాచార హక్కు చట్టం కింద "కల్తీ కల్లు కేసులు లేవు" అని అధికారిక సమాధానాలు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ తయారీ, విక్రయాలు విస్తృతంగా జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ కళ్ళను అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గూడూరు మండలంలో ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

-బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి

గూడూరుమండల ప్రతినిధి ఏప్రిల్ 27. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు కేంద్రంలోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ అధినేత, కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల ఆదేశాల మేరకు, పార్టీ నాయకులతో కలిసి, గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గూడూరు ప్రజలకు, పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. "ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్ను స్థాపించారని అన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి, కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ చూసిందని, రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించింది. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ నిలిచిపోయిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేసి, తెలంగాణను సాధించుకోవడంతోపాటు అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలిపడం జరిగిందన్నారు.. 'ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం.. ప్రజలే భవిష్యత్తు' బీఆర్ఎస్ పార్టీ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా గూడూరు మండల కేంద్రం పరిధిలోని పలు గ్రామాలలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. కాశీం, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, సీనియర్ నాయకులు కటార్ సింగ్, టౌన్ అధ్యక్షుడు ఛీదురు వెంకన్న, మాజీ కోఆప్షన్ రహీమ్, కోబల్ తండా సర్పంచ్ భాస్కర్, మాజీ సర్పంచ్ శ్రీను, కాల్సాని వేణుమాధవ్ రెడ్డి, భూక్య సురేష్ నాయక్, సంపంగి రామన్న, బోడ ఎల్లయ్య హైమద్, ఛీదురు హరీష్, మండల కుమార్, మండల కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్ రెడ్యా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీ 23వార్డులో గణంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన 23వ వార్డ్ ఇంచార్జి వల్దాస్ స్పందన కిరణ్

తెలంగాణ పత్రిక సూర్యాపేట ఏప్రిల్ 27



ఈ సందర్భంగా వల్దాస్ స్పందన కిరణ్ మాట్లాడుతూ ఆంధ్ర వలస పాలనలో తెలంగాణ ప్రజల గోసను చూసి జగదీష్ రెడ్డి గారి లాంటి కొద్ది మంది నాయకులతో ఉద్యమాన్ని ఆరంభించిన కేసిఆర్ గారు అతి కొద్ది కాలంలోనే సబ్బండ వర్గాలను, తెలంగాణ సమాజాన్ని ఏకం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు. ఎన్ని అవమానాలు, అవహేలనలు ఎదురైనా మొక్కవోని దీక్షతో ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారని అన్నారు సాధించుకున్న తెలంగాణాను ప్రజల ఆకాంక్షల మేరకు భారత దేశంలోనే అగ్రభాగాన నిలిపారని అన్నారు. సమైక్యాంధ్రలో తెలంగాణ ప్రజల ఎదురుకోన్న త్రాగునీటి సమస్యను మిషన్ భగిరథ ద్వారా తీర్చారని అన్నారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందించి రైతులు భాదను తీర్చారని అన్నారు. మ్యానిఫెస్టోలో లేని రైతు బంధు, రైతు భీమా, కళ్యాణాలక్ష్మి,షాదిముబారక్ లాంటీ అందించిన గణత మాన్య శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు గారు అని పేరుకొన్నారు, రాజ్యాంగం అనగానే DR B. R. అంబేద్కర్ సేవా అనగానే మధర్ థెరిసా తెలంగాణ అనగానే KCR పేర్లు చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లోకించివున్నవి అని తెలియజేశారు. రానున్న రోజుల్లో మళ్ళి బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టి ముఖ్య నాయకులు వార్డు అధ్యక్షులు ఏర్పుల కిరిటీ, మాజీ కౌన్సిలర్ కల్లేపల్లి మహేశ్వరి, వల్దాస్ ఉపేందర్ , బచలకురి సుధాకర్ ,వీర్జల వేణు బలరాం , కస్తాల పద్మ , గండమళ్ళ యాదగిరి , వీర్జల శివ , చితమల్ల జ్యోతి , BRS పార్టీ యువనాయకులు శ్రీ పిడమర్తి మధు , కొప్పుల భరత్ , బచ్చలకూరి విష్ణు , జానపాటి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.